# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





భక్తజన సందోహం మధ్యన శివపార్వతుల బ్రహ్మరథోత్సవం


కాకినాడ | సంపుటి:01 | సంచిక:50 | శుక్రవారం | ఫిబ్రవరి 28, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kakinada, Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




-కోట్లున్నా
యంటూ కూల్చిన
కొంపలెన్నో..
-గనులున్నా
యంటూ గలీజు
పనులు చేస్తే..
-మామిడి పాకలు
న్నాయంటూ
మాయలు చేస్తే..

# తప్పుడు పనుల కోసమే ఆ ట్రస్ట్ పుట్టిందా..?

-తాగి తాగి తకిట తకిట తందానా అని..
-తల్లుల తాళి బొట్టుతో సహా తాకట్టు పెట్టి
తప్పించుకుంటె..
-ఆ బిడ్డ నా బిడ్డే అంటూ
బ్లాక్ మెయిల్ చేసి
బ్రతికితే...
-మందు కోసం మందిని
ముంచితే...
-సినిమా కోసం అంటూ
సర్వస్వం
దోచుకుని పోతే...
-అన్నదానం పేరిట
అమాయకులను
అప్పనంగా దోచేస్తే...
-లోపం వాడిదే అయి అందరిని
పాపాల్లోకి దింపితే...
-వాడి రూపం ఒకటి అసలు
రూపం ఇంకొకటి అయితే ..
-హైదరాబాద్ టూ అమరావతి వరకు
అన్యాయమయిపోతే..
-అన్నొచ్చి అమాయకంగా ఆటలాడుతుంటే..
-మురగా వాడు మమ్మల్ని
ముంచెసాడని మొత్తుకుంటుంటే..
-ప్రాణం లేక పోయిన
పైసలు బదిలీ అవుతుంటే..
ఆయువు పోయిన అకౌంట్స్
చెలామణీ చేస్తుంటే..
-ఆడది అంటే ఆట బొమ్మగా చేసి ఆడుకుంటే..
-వాడి మందే వాడిని వైకుంఠం చేర్చినా..
-తమ్ముడి పాపాలను అన్న
ఆపాదించుకొంటాడా..
-అన్నా..ఓ..అన్నా..ఇంకెన్ని మోసాలన్నా ...



(జాస్తి కృష్ణసింధు,ప్రజాభూమి ప్రతినిధి,క్రైం)

(జాస్తి కృష్ణసింధు,ప్రజాభూమి ప్రతినిధి,క్రైం)

తానొక గాన గంధర్వుడని,తాను పాడితే లోకమే పరవశించి పోతుందని,తాను సినిమా తీస్తే సినిలోకం దద్దరిల్లి పోతుందని వందల కోట్ల ధనం ఉందని,ఎన్నో వ్యాపారులున్నాయని, మామిడి పాకలున్నాయని నున్న లో ఉన్న మామిడి పాకలు మనవే అంటూ మరుగుజ్జు మాటున మాయమాటలు,మోసపూరిత ఆలోచనలు, నయవంచన,బైటి ప్రపంచంలో ఆకారాన్ని మరిపిస్తూ మందుపోసి మనుషులను తోడు చేసుకుని తప్ప తాగి తకిట తకిట తందానా అని పాటలు పాడుతూ ఎన్నో పాడుపనులు చేసి కోట్లున్నా యంటూ ఎన్నో కొంపలు కొల్లగొట్టి ,ఆడవారి దన మాన ప్రాణాల ను దోచుకుని ప్రజాసేవంటూ పోరంబోకు మాటలు చెప్పి ప్రజలను నిట్టనిలువునా ముంచి ఎందరో ఇళ్ళల్లో దీపాలు ఆర్పి చివరికి దిక్కులేని చావు చస్తే ఆ చావును కూడా ఎరగా వేసి ఇంకా ఎన్నో వేషాలు వేస్తుంటే మురగా ఏమిటీ విచిత్రమంటూ మొత్తుకుం టుంటే మాయదారి మాటున మనుషులను మభ్యపెడుతున్న సంఘటనలు చూస్తుంటే చచ్చి బ్రతికి పోయాడు కానీ బ్రతికి ఉంటే ఇంకెంత మందిని ముంచి బ్రతికే వాడో అన్న అనుమానాలు ఆ అన్న తీరు బట్టి అర్ధమవుతుంది.

మిగతా 2లో



# బియ్యం మాఫియా చేతిలో పేపర్ మార్ఫింగ్...

(రామమోహన్ రెడ్డి,
సంపాదకులు)

-ఏలూరు
కేంద్రంగా నకిలీ
పిడిఎఫ్
-వడ్లమూడి ఓ
రైస్ మిల్ లో
మీటింగ్...

-అక్రమ రవాణాలో వాటా ఇవ్వలేదని ..
-నకిలి పిడిఎఫ్ లో నీచ రాతలు రాసి..
-నాకేమి తెలియదన్నట్లు నాటకాలు వేస్తుంటే..
-ఈ నీచ గాళ్ల లాలుచి కోసం నిజాన్ని
అబద్ధాన్ని చేస్తుంటే..
-రేషన్ బియ్యం కోసం ఇన్ని రోత పనులు చేసి..
-రాత్రి పూట రహస్యం గా లారీలు
తరలిస్తుంటే..
-అధికారులు కళ్ళకు గంతలు కట్టుకున్నారా..
విజిలెన్స్ వేరే దారి చూసుకుందా...
ఎన్ఫోర్స్మెంట్ ఎక్కడ ఉందో మరి..

-జంజాలు కలిసాయని జంకు లేకుండా చిల్లర పనులు...
-కోటా బియ్యం కొల్లగొట్టడానికి కులం కార్డు..
-వచ్చేది నాలుగక్షరాలు..చేసేది చిల్లర పనులు..
-వీరి కడుపుకోసం పేదల కడుపుకొడుతూ..

2

# స్కిల్‌బీ ద్వారా నర్సింగ్ స్టూడెంట్స్ కు జర్మన్ భాషలో శిక్షణ

-మంత్రి నారా లోకేశ్ సమక్షంలో స్కిల్‌బీ
అవగాహన ఒప్పందం
-ఏటా వెయ్యి మంది నర్సింగ్ విద్యార్థులకు
జర్మనీలో ఉద్యోగాలు
-బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం
విద్యనభ్యసించే విద్యార్థినులకు ఐరోపా
దేశాల్లో ఉద్యోగావకాశాలు



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం విద్యనభ్యసించే విద్యార్థినులకు జర్మనీ, ఐరోపా దేశాల్లో ఉద్యోగావకాశాలు లభించేలా శిక్షణ ఇప్పించేందుకు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, స్కిల్‌బీ నడుమ అవగాహన ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఇరుపక్షాలు ఎంఓయుపై సంతకాలు చేశాయి. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... జర్మనీలో వృద్ధుల సంరక్షణ, ఆసుపత్రుల్లో 3 లక్షల మంది నర్సింగ్ అభ్యర్థుల కొరత ఉందని తెలిపారు. యూరప్ లో ముఖ్యంగా జర్మనీలో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు గాను రాష్ట్రంలో నర్సింగ్ విద్యనభ్యసించిన విద్యార్థినులకు స్కిల్‌బీ ద్వారా జర్మన్ భాషలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు ఈ ఒప్పందం దోహదపడు తుందని పేర్కొన్నారు.



ఈ శిక్షణ వల్ల ప్రతి ఏటా వెయ్యి మంది నర్సింగ్ విద్యార్థినులకు జర్మనీలో అత్యుత్తమ ప్యాకేజీతో ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. స్కిల్‌బీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కో ఫౌండర్ వింజమూరి రవిచంద్ర గౌతమ్, సీఈఓ ఉజ్వల్ చౌహన్ మాట్లాడుతూ... తమ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 10వేల మందికిపైగా విదేశాల్లో ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పారు. స్కిల్‌బీ అంతర్జాతీయస్థాయి అత్యుత్తమ రిక్రూట్‌మెంట్ స్టార్టప్‌లలో ఒకటిగా ఉందని తెలిపారు. జర్మనీ, పోలాండ్, హంగేరీ, లిథువేనియా, లాట్వియా, ఇతర తూర్పు ఐరోపా దేశాలకు తమ సంస్థ ద్వారా అభ్యర్థులను రిక్రూట్ చేస్తున్నామని అన్నారు.

మిగతా 2లో

# అక్రమ నిర్మాణాలు, బ్యాంకు రుణాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అనధికార, అక్రమ నిర్మాణాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అన్ని రాష్ట్రాలకు ఇటీవల సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలతో తాజా మార్గదర్శకాలు జారీ అయ్యాయి.పురపాలక శాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఆక్యుపేషన్ సర్టిఫికెట్‌పై భవన యజమానుల వద్ద అండర్ టేకింగ్ తీసుకోవాలి. ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఉంటేనే భవనాల్లోకి వచ్చేలా చూడాలి. నిర్మాణం పూర్తయ్యే వరకు ప్లాన్ ప్రదర్శించేలా చర్యలు చేపట్టాలి. ఎప్పటికప్పుడు అధికారులు బిల్డింగ్ ప్లాన్, నిర్మాణాన్ని తనిఖీ చేయాలి.డీవియేషన్ సరిచేసే వరకు ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఇవ్వవద్దు.

మిగతా 2లో

# దేవుడు అంతా చూస్తున్నాడు... పోసాని భార్యకు జగన్ ఫోన్

- పోసాని కృష్ణమురళి అక్రమ అరెస్ట్ ను ఖండించిన వైయస్ జగన్
- పోసాని సతీమణి కుసుమల తను ఫోన్ లో పరామర్శించిన వైయస్ జగన్
- పోసాని అరెస్ట్ విషయంలో అండగా ఉంటామని ధైర్యం చెప్పిన వైయస్ జగన్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

సినీనటుడు పోసాని కృష్ణమురళి అరెస్ట్ ను వైయస్ఆర్ సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఖండించారు. అరెస్ట్ నేపథ్యంలో హైదరాబాద్ లోని ఆయన భార్య పోసాని కుసుమ లతను గురువారం ఫోన్ లో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వ పాలన నిరంకుశంగా సాగుతోందని, ఈ అరెస్ట్ విషయంలో పోసాని కృష్ణమురళికి వైయస్ఆర్సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

జరుగుతున్న వ్యవహారాలను ప్రజలు, దేవుడు చూస్తున్నారని, కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలన్నారు. పార్టీ తరుపున న్యాయ పరంగా సహాయం



అందిస్తామని, ఇప్పటికే పార్టీకి సంబంధించిన సీనియర్ న్యాయవాదులకు ఈ వ్యవహారాన్ని అప్పగించామని తెలిపారు

ప్రజాభూమి

### స్కిల్‌బీ ద్వారా నర్సింగ్ స్టూడెంట్స్ కు జర్మన్ భాషలో శిక్షణ

మొదటిపేజీ తరువాయి

ఏపీఎస్ఎస్‌డీసీ భాగస్వామ్యంతో బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం స్పెషలైజేషన్ తో గ్రాడ్యుయేషన్ పొందిన నర్సులకు జర్మన్ భాషలో ఉచిత శిక్షణ ఇచ్చి, ప్లేస్ మెంట్ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. స్కిల్‌బీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఏపీఎస్ఎస్‌డీసీలు భాషా నైపుణ్య కొరతను పరిష్కరించి, ఏపీని నైపుణ్య రాజధానిగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, విశాఖపట్నంలోని ప్రైవేటు నర్సింగ్ కళాశాలలు, ఉమ్మడి తూర్పుగోదావరి, విజయనగరం, శ్రీకాకుళం పరిసర ప్రాంతాల్లోని 4వేల మందికి పైగా నర్సింగ్ విద్యార్థులకు స్కిల్‌బీ ద్వారా జర్మన్ భాషలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ట్రైనింగ్ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, ఏపీఎస్ఎస్‌డీసీ సీఈఓ గణేశ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ మనోహర్, మెడిక్రూటర్ ఎండీ రోనాల్డ్ రెస్కే పాల్గొన్నారు.

# బియ్యం మాఫియా చేతిలో పేపర్ మార్ఫింగ్..

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

'అరెరరె లచ్చులో లచ్చన్నాఈ లుచ్చాగాళ్ల రాజ్యంలో బిచ్చగాళ్ల బతుకులాయేలచ్చులో లచ్చన్నాఈ లుచ్చాగాళ్ల రాజ్యంలో బిచ్చగాళ్ల బతుకులాయేలచ్చులో లచ్చన్నా ఏయ్...అరె చచ్చినోడి లగ్గానికి వచ్చిందే కట్నమనివచ్చిందే కట్నమనిసందట్లో సడేమియా సందులోకి జారుతున్రసందులోకి జారుతున్రహర్షాదు బోఫార్స్ హవాలా దొంగలుహవాలా దొంగలుసూటు బూటులేసుకున్న సూటికేసు దొంగలుసూటికేసు దొంగలు సంచి కూడ చూపించనిబియ్యం దొంగలు అందరు శకాహారులే...అందరు శకాహా రులే రొయ్యల ముల్లేడబాయేలచ్చులో... లచ్చులో...హే లచ్చులో లచ్చన్నా ఈ లుచ్చాగాళ్ల రాజ్యంలో బిచ్చగాళ్ల బతుకులాయేలచ్చులో లచ్చన్నాఈ లుచ్చాగాళ్ల రాజ్యంలో బిచ్చగాళ్ల బతుకులాయేలచ్చులో లచ్చన్నా"అని ఒసేయ్ రాములమ్మ సినిమాలో దాసరి నారాయణరావు పాడిన చందాన పనికిమాలిన అక్షర జ్ఞానం లేని అజ్ఞానులు పత్రికా విలేకరులంటూ పేదల బియ్యాన్ని పక్కదారి పట్టిచ్చి పంది కొక్కుల్లా తింటున్న వారికి అండగా నిలిచి ఆ పందుల గుంపుల్లో దూరి పైసల కోసం చేస్తున్న పనికిమాలిన పనులు ప్రజాస్వామ్య వ్యవస్థ కు విఘాతం కలిగిస్తున్నాయి. ప్రభుత్వాలు పేద ప్రజల ఆకలి తీర్చేందుకు ప్రతి నెల ఒకటవ తేదీ నుండి 15 వతేది వరకు ప్రతి ఇంటికి పక్కాగా ఇస్తున్న రేషన్ బియ్యాన్ని రేషన్ డీలర్లు, ఎండియూ వాహన దారులు పక్కదారి పట్టించి వారి కడుపులు నింపుకుంటూ బ్రతుకుతుంటే బీద ప్రజలు మరింత పేద వారిగానే మిగిలి పోక తప్పడం లేదు. ఇలా ఎందుకు అయ్యా అంటున్నారని అనుకుంటే అక్రమ రేషన్ దారుల కోసం వారే అన్ని ప్రాంతాల్లో బియ్యం దోచుకు తినాలని తప్పుడు మార్గాలను ఎంచుకుని నీచాతి నీచంగా దిగజారుడు పనులు చేస్తుంటే వారిని కట్టడి చేసేవారు దిక్కులేక పోవడం అత్యంత బాధాకరం. ప్రజలు తమ రక్తాన్ని చెమటగా మార్చి పన్నుల రూపంలో చెల్లిస్తున్న రూపాయల ను ఏసీ గదుల్లో కుర్చుని జీతాల రూపంలో తింటూ కూడా తప్పుడు మార్గంలో వచ్చే ఆదాయం కోసం అన్యాయపు పనులకు ఆజ్యం పోస్తూ ఏమి పట్టనట్లు వ్యవహరిస్తూ ఉండడం చూస్తే ఆవేదన చెందుతున్నారు పేద ప్రజలు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు అండగా ఉండాల్సిన పత్రికా వ్యవస్థలోకి పనికిమాలిన వారు ప్రవేశించి పేద ప్రజల బియ్యం దోచుకునేందుకు తమ జంజాలు కలిసాయని భుజాలు భుజాలు రాసుకుని తమ కులం కోసం కూటికి కూడా కక్కర్తి పడని వారు కూడా చేయని విదంగా చేసిన ఒక పనికిమాలిన వ్యవహారం లోని అసలైన అక్షర ద్రోహులు వీరేనా అని తెలిస్తే ఆశ్చర్యం కలిగిస్తోంది. ఏలూరు కేంద్రం గా నకిలీ పిడీఫ్ లు చేసి పరోక్షంగా దాడులు చేయిస్తే తమకు కావాల్సిన వారు కోటా బియ్యం కొల్లగొట్టితే ఆ ఎంగిలి మెతుకులు కూడా వీరు తినవచ్చని తప్పుడు రాతలు రాసిన వారి వివరాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. గత సంవత్సరం బెజవాడ నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడితే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పగలు రాత్రి తేడా లేకుండా అహర్నిశలు ఆ వరద బాధితులను ఆదుకునేందుకు కష్టప డుతూ అన్నామో రామచంద్ర అని విల పిస్తున్న వారికి పట్టేడన్నము పెట్టేందుకు పంపిణీ చేసిన పేదల బియ్యాన్ని పంపకాలు జరగకుండానే పక్కదారి పట్టిస్తుంటే పట్టి పట్టనట్లు వ్యవహరించిన రెవెన్యూ,విజిలెన్స్, సివిల్ సప్లై, ఎన్ఫోర్స్ మెంట్ అధికారుల అసమర్థ తీరుతో బియ్యం దొంగల్లో తేడాలు వచ్చి తన్నుకు సచ్చి వారిలో వారిని పట్టుబడే విధంగా పేపర్ మర్ఫింగ్ చేసి అధికారులకు పంపితే ఆ అవినీతి అధికారులు అంతా మాములే కదా అని మమా అనిపించారు.ఆయితే ఈ వ్యవహారం అంతా గుంటూరు జిల్లా వడ్లపూడి లోని ఓ రైస్ మిల్ లో కులాల మాటున కుట్రలు చేసేందుకు పథకం రచించగా అందుకు ఏలూరు విలేకరి పేపర్ మార్ఫింగ్ చేసి వారిచ్చిన అవినీతి సొమ్ము తో పొట్ట నింపుకుని జీవితం సాగిస్తున్నట్లు సమా చారం అందుతోంది. అంటే తమ కడు పు నింపుకోవడం కోసం ఏ తప్పుడు మార్గా న్ని కూడా వదలరని దీనిని బట్టి అర్దవుతుంది. కూటమి ప్రభుత్వం వచ్చింది కోటా బియ్యం పై కఠిన చర్యలు ఉంటాయని కొన్ని హడావిడి చేసి ఇప్పుడు కామ్ అయితే పేదల కడుపు కొట్టి అధికారుల కనుసన్నల్లోనే తరలిస్తున్నారనే బహిరంగ విమర్శలు వచ్చిపడుతున్నాయి. అయిన కూడా చర్యలు శూన్యమే తప్ప సంచుల్లో మాయం అవుతున్న బియ్యాన్ని సక్రమంగా పేదలకు పంపిణీ చేయలేని దుస్థితి లో ప్రజానీకం ఉండటం వారి దౌర్భాగ్యమని చెప్పాలి

# తప్పుడు పనుల కోసమే ఆ ట్రస్ట్ పుట్టిందా..?

మొదటిపేజీ తరువాయి

ఓ పోరంబోకు తమ్ముడి ఆశయాలను కొనసాగించడానికి ఓ అన్న పడుతున్న ఆరాటం చూస్తే ఈ ఆరాటం వెనుక ఉన్న అంతర్యమేమిటోనన్న ఆలోచనలు చేస్తే అందరూ అవాక్కవుతారు. అర్ధరూపాయి ఖర్చు పెట్టలేక అడక్కతింటూ తోతాపురి పనులు చేస్తుంటే చెల్లి ముసుగులో ఉన్న చెలి కూడా చెంతన లేకుండా పోయిన సందర్భాలు వస్తున్నాయంటే వీరి బ్రతుకు ఎంత దుర్భరమైన దో ఆలోచన చేయమని అడుగుతుంది ఈ లోకం. ఇంతకీ ఏమిటా అందరికి కన్నం వేసి సున్నం బెట్టి కాటికి పోయిన తమ్ముడు లీలలను తెరమీదికి రానివ్వకుండా ఆర్ధరూపాయి కోసం ఆరాటపడుతు నేనున్నాను నా పలుకుబడి చూస్తే పంచలు కూడా ఉడిపోతాయని చెబుతూ పంచన కూడా చోటు ఇవ్వక పోయిన నయవంచన కు దిగుతూ నారీ లోకాన్ని నడివీధిలోకి ఈడుస్తూ నాటకాలు ఆడుతూ నాలుగు రూపాయల కోసం నటిస్తున్న తీరు తెన్నులు తెలుసుకోవాలంటే అసలు కథలోకి వెళితేనే ...

అన్ని విధాలుగా అనుకూలంగా ఉన్న విజయవాడకు ఒక నయవంచకుడు శ్రీకాకుళం నుంచి వచ్చాడు.అక్కడ అతిగతి లేక అల్లరిపాలు అయ్యి కపట వేషం వేసుకుని రావడం జరిగింది. రాగానే రామవరప్పాడు లో దిగి మెల్లగా తన మాయలు మొదలు పెట్టాడు.మొదటిలోనే ఈ మాయగాడి మోజులో ఒక బక్కచిక్కి బ్రతుకు దెరువు కోసం బజారులో బడ్డి కొట్టు పెట్టుకుని ఉన్న కుటుంబం చిక్కింది.చిక్కిన తరువాత గనులు,మామిడి పాకలు సినిమాలు,ట్రస్ట్ లో మూలుగుతున్న కోట్ల రూపాయలు అబ్బో ఒకటేమిటీ ఈ భూమిమీద ఉన్నవి లేనివి చెప్పడంతో పాపం ఆశగా అన్ని అర్పించి ఇక ఎక్కడయితే కాలు పెట్టకూడదో అక్కడే కాలుపెట్ట డం జరిగింది. ఇక ఏముంది అప్పటికే ఆహ్లాదకరంగా సాగుతున్న ఆ రంగంలో అనవసర మైన వారు రావడంతో అలజడులు ఉండగా అసలైన వాడు అడుగుపెట్టడం జరిగింది.

ఇలా అడుగు పెట్టడం తన అపారమైన పాండిత్యం చూపించడం మొదలు పెట్టి అబ్బో అతగాడి వేసాలకు అక్కడ ఒకసామ్రాజ్యాన్ని స్థాపించుకుని ఏలుబడి సాగిస్తున్న వారి గుండెల్లో గుబులు పుట్టించడం మొదలు పెట్టాడు. అంటే అక్కడి వారు చేస్తున్న గబ్బుపనులు అంతగా బైటి ప్రపంచానికి అంతగా తెలియవచ్చేవి కావు.కారణం అక్కడ అందరు కూడా అలీబాబా అరడజను దొంగలు లాగా వ్యవహారం జరుగుతుంది.ఈ క్రమంలో అంతర్జాతీయ అలీబాబా లాగా అవతారామెత్తి ఆడవారి పుస్తులను,ఆస్తులను తాకట్టు పెట్టి అవసరమైతే అన్ని తానై చూసుకుంటానని మాయమాటలు చెప్పి ఐదు వందల నుంచి ఆపై ఎంతయినా ముంచడం మందుకొట్టి చిందులు వేస్తూ తన గాణామృతాన్ని వినిపిస్తూ అంగవైకల్యం ఉన్నవారి కోసమే ఇదంతా అంటూ అబద్దాలు కుస్తూ అప్పనంగా అటు ఆడవారి మానాలను ఇటు అడ్డంగా అబద్ధపు కూతలు కూస్తూ కాసులు కొట్టేసే పనికి కంకణం కట్టుకోవడం జరిగింది. ఇవన్నీ చెల్లి ముసుగులో ఉన్న చెలి గూఢచారి లాగా ఏ ఆడది అబల గా ఉంది..ఎవరికి ఏమి చేస్తే ఎలా అవుతుందనే సమాచారం చేరవేస్తూ బైటికి మాత్రం అరటిపండు కూడా తినడం కూడా చేతగాని లాగా అంతర్గతంగా అన్ని చేస్తూ ఉంటే అన్నయ్య ముసుగులో ఉన్న ఆపద్భాంధవుడు అన్ని కార్యక్రమాలు చక్కబెడుతూ చక్కగా తప్పుడు కూతలు కూస్తూ కానీ పనులు చేసేవాడు.

ఇలా వాడికున్న లోపాన్ని కూడా లెక్క చేయక అంతర్జాతీయ పార్టీలో చేరి అమరావతి లో అతి పెద్ద రాజకీయ నాయకుడు కావాలని చేసిన అల్లరి చిల్లర పనులు అన్ని ఇన్నీ కావు. ఇదంతా చూస్తున్న అలీబాబా అరడజను దొంగలకు మింగున పడక అడ్డుకట్ట వేసేందుకు అనేక ప్రయత్నాలు చేస్తూ ఉంటే ఈ అంతర్జాతీయ అలీబాబా అన్ని పసిగట్టి అబ్బే మనమంతా ఒకటేనని మందుబాటిల్లతో మజా చేయడం తో మనమంతా ఒక్కటే అనే భావనకు వచ్చి అలీబాబా గ్యాంగ్ ఒక్కటై చక్కబెడుతున్న తరుణంలో అన్యాయాన్ని సహించలేని అమ్మలు గన్న అమ్మ కనకదుర్గమ్మ కళ్లు తెరిచి కొన్ని గంటల్లోనే తాగిన మందు తగ్గే లోపే ఈ లోకం నుండి పంపించి వేసి బెజవాడ పరువు నిలబెట్టింది.

ఆ తదనంతరం అసలైన కథ మొదలైనది.అదేమిటంటే ఏదో సినిమాలో చెప్పి నట్లు ఆడు పోతే వీడు పోతే ఆడోమ్మ మొగుడు వచ్చాడనట్లు గా ఇక్కడ అంత సీన్ లేక పోయిన ఆ మాయలోడి అన్నోచ్చాడు.ఎంతో అమాయకంగా అది సార్ ఇది సార్ అంటూ ఆఫీసియల్ గా అడుక్కొని అబ్బా నాది చూడు అంటూ ఆర్భాటం చేయడం మొదలు పెట్టాడు. అసలు పరువు అంటే ఎలా ఉంటుందో ఈ పరువు తక్కువ వాడిని చూస్తేనే అర్ధమవుతుంది.ఇలాంటి వాడిని ఇక్కడి అరడజను దొంగలు అంతగా లెక్క చేయక పోవడం అన్ని బొక్కలు ఒక్కొక్కటిగా బైటికి రావడం తో తమ్ముడి ఆశయాలను కొనసాగించడానికి వచ్చి అశ్రయం లేక తమ్ముడు కాలుమోపిన ఇంట్లోనే తలదాచుకుంటూ తప్పుడు కూతలు కూస్తు కాలం వెళ్లబుచ్చుతూ ఉంటే ట్రస్ట్ లో ఉన్న కోట్లు బైటికి వస్తే క్వార్టర్ బాటిల్ కాకుండా ఫుల్ బాటిల్ వస్తాయని అనుకున్న అలీబాబా అరడజను దొంగలకి ఆఖరికి ఆ క్వార్టర్ కూడా కరువై హండ్రెడ్ ప్లీజ్ అంటూ అడక్కు తినే అన్నను చూసి అవాక్కయ్యారు వీరు.

ఇవన్నీ జనానికి తెలిసే లోపు చెల్లి ముసుగులో ఉన్న చెలి అన్న చెంతన నుండీ కాస్త దూరం జరిగినట్లు నటిస్తూ నంగానాచి వేషాలు వేస్తూ నాడు గోసిపై గాలికూతలు కూసి నేడు అదే గోసిపట్టుకుని కారులో షికారు చేస్తూ ఉంటే తమ్ముడన్నయ్య తన్నకు చస్తూ అమరావతి లో అడుగు పెడితే అశ్రయం ఇచ్చేవారు లేక ఓ మామిడి చెట్టును పట్టుకుని తిరుగుతూ తన తమ్ముడు ఈ తరానికే కాదు తర్వాత తరానికి కూడా తీసిపోడంటూ తప్పుడు కూతలు కూస్తుంటే తమ్ముడన్నయ్యను చూసి అక్క చెల్లెమ్మలు అచ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

ఈ పగటి వేష గాన్ని చూసా పరువు తక్కువ పనులు చేసి బజారున పడిందని బాధ పడుతూ గుండెలు బాదుకుంటున్నారు. ఇలాంటి మోసగాళ్లకు మంచిగా చూసే వారున్నంత వరకు సాటీ మనిషి మోసపోతూనే ఉంటారనేది అక్షర సత్యం

## అక్రమ నిర్మాణాలు, బ్యాంకు రుణాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ

మొదటిపేజీ తరువాయి

డీవియేషన్ ఉన్న నిర్మాణాలకు ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఇస్తే చర్యలు తీసుకోవాలి. నివాసయోగ్య ధ్రువపత్రం ఇస్తేనే తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలి. అక్రమ నిర్మాణాలకు ట్రేడ్, బిజినెస్ లైసెన్సులు జారీ చేయొద్దు. జోనల్ ప్లాన్‌లోనూ డీవియేషన్ లేకుండా నిర్మాణాలు ఉండేలా చూడాలి. నివాసయోగ్య పత్రం చూశాకే బ్యాంకులు నిర్మాణాలపై రుణాలు ఇవ్వాలి.

## ఎన్నికల పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన డి.ఎస్.పి





ప్రజా భూమి పలాస:

పలాస మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను డి.ఎస్.పి వెంకట అప్పారావు పరిశీలించారు గురువారం జరుగుతున్న ఈ పోలింగ్లో భాగంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు ఇప్పటికే అన్ని విధాల బందోబస్తు ఏర్పాటు పూర్తి చేసామని ఆయన స్పష్టం చేశారుఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా సాగుతున్నాయి పలాస నియోజకవర్గం పరిధిలో పలాస (280)మందస(178)వజ్ర కొత్తూరు (78)మొత్తం 536 ఓట్లు ఉన్నాయి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తుగా భద్రత ఏర్పాటు చేశారు మధ్యాహ్నం 12 గంటల సమయానికి పలాసలో 195 మందస 126 వజ్రపు కొత్తూరు 52 ఓట్లు పోలయ్యాయి.

## ఆంధ్రప్రదేశ్ కృష్ణా జలాలను తరలించుకుపోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఆపడం లేదు: హరీశ్ రావు

బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తుంటే రేవంత్ రెడ్డి మాట్లాడటం లేదని విమర్శ

కృష్ణా జలాలపై బీఆర్ఎస్ ఫిర్యాదు తర్వాతే కేఆర్ఎంబీ వద్ద ఫిర్యాదు చేశారన్న హరీశ్ రావు

ఎస్ఎల్‌బీసీ సొరంగంలోకి తమను అనుమతించలేదన్న హరీశ్ రావు

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకుపోతోందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. మన నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతుంటే అధికార కాంగ్రెస్ పార్టీ ఈ అన్యాయాన్ని అడ్డుకోవడం లేదని ఆయన విమర్శించారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించడం లేదని అన్నారు. కృష్ణా జలాలపై తాము నిలదీసిన తర్వాతే కేఆర్ఎంబీ వద్దకు వెళ్లి ఫిర్యాదు చేశారని తెలిపారు.ఎస్ఎల్‌బీసీ సొరంగంలోకి హరీశ్ రావు, ఇతర బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అనుమతించలేదు. ఈ నేపథ్యంలో వారు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర హక్కులను కాపాడటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఉన్న ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు.ఎస్ఎల్‌బీసీ అంశంపై హరీశ్ రావు మాట్లాడుతూ, సొరంగంలోకి వెళ్లేందుకు తమకు అనుమతి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుందనే ఉద్దేశంతో తాము ఇన్ని రోజులు ప్రమాదస్థలికి రాలేదని, కానీ ఆరు రోజులు గడిచినా సొరంగంలో చిక్కుకున్న బాధితులపై ఇప్పటికీ స్పష్టత రాలేదని ఆయన అన్నారు. సహాయక బృందాలను సమన్వయం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.

## ఆగిపోక సాగిపో..!

మనిషి ప్రయత్నిస్తాడు..
ఆ ప్రయత్నంలో పడతాడేమో..
మళ్ళీమళ్ళీ పడినా లేస్తూ
ప్రయత్నిస్తూనే ఉంటాడు..
అప్పుడు..అప్పుడు..
అలుపు ఉన్నా గెలుపూ
ఉంటది..!
ఒక ఆవిష్కారానికి అవసరం
అమ్మ వంటిది..
కాని శాస్త్రవేత్త అది తన
అవసరం మాత్రమే
అనుకుంటే
అక్కడే ఆగిపోతాడు..
అదే పది మంది అవసరం
అనుకుంటే మాత్రం సాధించే
వరకు
ప్రయత్నం జరుగుతూనే
ఉంటుంది..
చాలా విజయాలు వైఫల్యంతోనే
మొదలౌతాయి..
వైఫల్యం ఏమీ వైకల్యం కాదు..
అది సాఫల్యానికి తొలి మెట్టు..
ఏదో ఒక రోజు చస్తానని ప్రతి
మనిషికి తెలుసు..
ఈలోగా అనుకున్నది చేస్తానని
నమ్మి సాధించినోడే మగాడు..
నువ్వేమి చరిత్ర
సృష్టించనక్కర్లేదు..
నీ కథను సంతృప్తికరంగా
ముగించుకుంటే చాలు..
రాలిపోయే ఆకు చెబుతుంది
నాలా ఎగిరెగిరి పడవద్దని..
అయితే ఆ ఆకును రాల్చే మొక్క
అంటుంది
ఎన్ని ఆకులు రాలినా
మళ్ళీ మళ్ళీ చిగురిస్తూనే
ఉంటానని..
పురిటి నొప్పులకు అమ్మ
భయపడితే
నువ్వూ లేవు..నేనూ లేను
మానవజాతే లేదు..!!
✍ ✍ ✍ ✍ ✍ ✍ ✍ ✍
సురేష్..994854628

3 | శుక్రవారం , ఫిబ్రవరి 28, 2025 | Friday, February 28, 2025 | ప్రజాభూమి | ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లా

## గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులకు ప్రోత్సాహక బహుమతులు

### -లేపాక్షిలో శివరాత్రి సందర్భంగా అందజేత-ఎస్పీ, డీఎస్పీల వినూత్న ఆలోచన





ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రతియేటా వినాయక నిమజ్జనం సందర్భంగా హిందూపురం పట్టణంలో పలుచోట్ల ప్రమాదాలు చోటు చేసుకుంటూ ఉంటాయి. వీటిని నివారించేందుకు ఆయా గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులకు పోలీసు శాఖ పక్షాన ముందస్తు అవగాహన కార్యక్రమాలు, గట్టి భద్రతా చర్యలను పోలీసులు చేపడుతూ ఉంటారు. ఈ నేపథ్యంలోనే గత ఎడాది సెప్టెంబర్ 13న హిందూపురం పట్టణంలో జరిగిన గణేష్ నిమజ్జనానికి ముందు జిల్లా ఎస్పీ వి.రత్న నేతృత్వంలో హిందూపురం డి.ఎస్.పి కేవి.మహేష్ రికొత్త ఆలోచనతో ముందుకెళ్లి ప్రశాంత నిమజ్జనానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా శాంతియుతంగా, ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణం వెల్లివిరిసేలా వినాయక నిమజ్జనం జరిగేలా పోలీసు శాఖకు సహకరించిన ఐదు వినాయక ఉత్సవ కమిటీలకు నగదు ప్రోత్సాహక బహుమతులను మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా లేపాక్షి ఆలయంలో డిఎస్పీ మహేష్ ఆయా గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మహేష్ మాట్లాడుతూ, ప్రతియేటా వినాయక నిమజ్జనంలో ఎలాంటి అపశృతులు చోటు చేసుకోకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా గత ఏడాది ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం పూర్తయ్యేందుకు సహకరించిన ఐదు వినాయక ఉత్సవ కమిటీలకు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ సహకారంతో శివరాత్రి ఉత్సవాల సందర్భంగా లేపాక్షి లో జరిగిన కార్యక్రమంలో నగదు బహుమతులు అందజేశామన్నారు. డిబి కాలనీ వల్లభ వినాయక సేవాసమితికి రూ. 15000 మొదటి బహుమతి, కోట ప్రాంతానికి చెందిన విశ్వ వినాయక సేవా సమితికి రెండవ బహుమతి రూ.12,000, డిఆర్ కాలనీకి చెందిన రాష్ట్రీయ వినాయక సేవా సమితికి మూడవ బహుమతిగా రూ.10,000, ఆర్టీసీ కాలనీకి చెందిన గరుడ వినాయక సేవా సమితికి నాలుగవ బహుమతి, రూ.8000, హస్నాబాద్ కు చెందిన శ్రీ సిద్ధి వినాయక సేవా సమితికి ఐదవ బహుమతిగా రూ.5000 అందజేశామన్నారు. అన్ని గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులు ప్రతియేటా ఇలాగే శాంతియుతంగా వినాయక నిమజ్జనం జరిగేలా ప్రజలకు, పోలీసు శాఖకు సహకరించాలని డిఎస్పీ కోరారు.

## మహా కుంభమేళ ను విజయవంతం చేసిన ప్రతి హిందువు కు పాదాభివందనం: డాక్టర్ ఏలూరి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మహా కుంభమేళాను కనీవిని ఎరుగని రీతిలో విజయవంతం చేసిన ప్రతి హిందూ బంధువుకుపాదాభివందనం డాక్టర్.ఏలూరి రామచంద్రారెడ్డి.ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్మాతిక వేడుక మహా కుంభమేళా ముగిసింది.. గంగ, యమున, సరస్వతీ నదుల సంగమ ప్రదేశం ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు చివరిరోజైన బుధవారం మహా శివరాత్రి.పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు పోటెత్తారు. కాగా మహాకుంభమేళా ముగింపు సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. మహా కుంభమేళాను గతం కంటే భిన్నంగా ఈసారి నిర్వహించి దిగ్విజయంగా ముగించారని ప్రభుత్వ పెద్దలను ఆయన కొనియాడారు.. కుంభమేళా ద్వారా భారతదేశం మొత్తం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుందన్నారు.. మన దేశం యొక్క సంస్కృతి, సంప్రదాయాలను సనాతన ధర్మాన్ని ప్రపంచానికి నలు దిశలా చాటి చెప్పారని.. ఈ విషయంలో విశ్వగురు మన ప్రధాని నరేంద్ర మోడీ చొరవ మరువలేదని లేనిద న్నారు.. 45 రోజులపాటు హర హర మహాదేవా.. శంభో శంకరా అంటూ దేశం మార్మోగింద న్నారు.. పవిత్ర త్రివేణి సంగమం పునీతమైంది అని చెప్పారు.. దేశవ్యాప్తంగా 65 కోట్ల మందికి పైగా ఈ మహా క్రతువులో పాల్గొనడం హిందూధర్మం మీద భారతీయులకున్న విశ్వాసాన్ని తెలియ జేస్తుంది.. హిందూ ధర్మం ఎంత గొప్పదో ఈ కుంభమేళా ద్వారా మరోసారి నిరూపిత మైంది.. కనీవిని ఎరుగని రీతిలో మహాకుంభమేళాను నిర్వహించి ప్రపంచమే ఆశ్చర్యపోయేలా చేసిన నరేంద్ర మోడీ గారికి కృతజ్ఞతలు.. అలాగే ఆద్యంతం దగ్గరుండి ఈ మహా యజ్ఞాన్ని విజయవంతం చేసిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు.. అలాగే హోం మంత్రి అమిత్ షా గారికి బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా గారికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.. మరోవైపు ముఖ్యంగా 45 రోజులపాటు 65 కోట్ల మంది భక్తులు వచ్చినా కూడా పారిశుధ్యం పరంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు ప్రదేశాలను శుభ్రంగా ఉంచిన పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాము.. ఈ విషయంలో వారి పాత్ర ఘనం. ఈ సందర్భంగా మహా కుంభమేళాను ఘనంగా విజయవంతం చేసిన ప్రతి హిందూ బంధువుకు నా పాదాభివందనం అని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు.

## జిల్లాలో 65.69 శాతం పోలింగ్..



- 78,063 మంది ఓటర్లకుగాను 51,279 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు
- అధికారులు, సిబ్బంది సమన్వయంతో పోలింగ్ ప్రశాంతం
- అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పారదర్శకంగా పోలింగ్
- పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు
- మార్చి 3వ తేదీన గుంటూరులో కౌంటింగ్ ప్రక్రియ
- పోలింగ్ ప్రక్రియను విజయవంతం చేసిన అధికారులు, సిబ్బంది ప్రతిఒక్కరికీ అభినందనలు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం జిల్లాలో ప్రశాంతంగా ముగిసిందని, 65.69 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. 78,063 మంది ఓటర్లకు గాను 51,279 మంది ఓటు హక్కు వినియోగించు కున్నారన్నారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినందున ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు పేర్కొన్నారు. మద్యం దుకాణాలు మూసివేయడం, పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు, ఓటు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం, స్థానికంగా పాఠశాలలకు సెలవు ప్రకటించడం, ప్రత్యేక తక్షణ స్పందన బృందాలు అప్రమత్తంగా ఉండటం.. ఇలాంటి చర్యలన్నీ పోలింగ్ ప్రశాతంగా ముగిసేందుకు దోహదం చేసినట్లు వివరించారు. కొన్ని ప్రాంతాల్లో క్యూ లైన్లు పెద్దగా ఉన్నప్పటికీ అవసరమైన నీడ, తాగునీరు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం వల్ల ఎక్కడా ఎలాంటి ఇబ్బంది కలగలేదన్నారు. గర్భిణీలు, విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించి.. ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. మార్చి 3వ తేదీన గుంటూరులో కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడంలో భాగస్వాములైన అధికారులు, సిబ్బందికి కలెక్టర్ లక్ష్మీశ అభినందనలు తెలిపారు. పోలింగ్ సజావుగా జరగడంలో మీడియా కూడా కీలకపాత్ర పోషించినట్లు పేర్కొన్నారు.

క్షేత్రస్థాయిలో కలెక్టర్ విస్తృత పర్యటన :ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా కలెక్టర్ లక్ష్మీశ ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల పరిశీలనలో నిమగ్నమయ్యారు. తొలుత విజయవాడ పటమటలోని కోనేరు బసవయ్య చౌదరి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలోని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు, సిబ్బందికి మార్గనిర్దేశనం చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భద్రతా చర్యలను కొనసాగించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. జగ్గయ్యపేటలోని గెంటేల వెంకట జోగయ్య జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. తాగునీరుతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలను పరిశీలించారు. నందిగామతో పాటు జి.కొండూరులోనూ పర్యటించి పోలింగ్ సరళిని నిశితంగా పరిశీలించారు.

కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్: జిల్లాలో పోలింగ్ ప్రక్రియ సాగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగింది. 112 పోలింగ్ కేంద్రాల్లోనూ వెబ్‌క్యాస్టింగ్‌తో పాటు కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ కేంద్రం (సీసీసీ) ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం నుంచి కలెక్టర్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం నిరంతర పర్యవేక్షణలో భాగమైంది. కలెక్టర్ లక్ష్మీశ కూడా సీసీసీ నుంచి జిల్లావ్యాప్తంగా పోలింగ్ సరళిని పరిశీలించారు. సహాయ రిటర్నింగ్ అధికారి, డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) నోడల్ అధికారి కె.శ్రీనివాసరావు తదితరులు కంట్రోల్ రూం కార్యకలాపాల్లో భాగస్వాములయ్యారు.

## యస్ హెచ్ జీ, ఎఫ్ పి ఓ సభ్యుల ఉత్పత్తులకు అధిక ఆదాయం పొందే చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- సర్ప్ అధికారులు, వివిధ కంపెనీలు ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి.

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవనోపాదులు, రైతు ఉత్పత్తి సంస్థల (ఎఫ్ పి ఓల) సభ్యుల ఉత్పత్తులకు విలువ జోడించి అదిక ఆదాయం పొందెందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. గురువారం సచివాలయంలోని ఐదో బ్లాక్ లోని తన కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారులు, ఫాంవేద, మిల్లెట్ బ్యాంక్, క్యాపిటల్ మేనేజ్మెంట్ సర్వీస్, ఫ్లిప్ కార్ట్ కంపెనీలతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాల సభ్యులైన మహిళలు వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నారని, వాటికి విలువ జోడించి అత్యధిక ఆదాయం పొందేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రధానంగా చర్చించారు. ఇందుకు అవసరమైన తగిన కార్యాచరణతో ముందుకు రావాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తి సంస్థలు తయారు చేసిన ఉత్పత్తులకు అత్యధిక ధర పొందేందుకు తగిన కార్యాచరణతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఫామ్ వేద, బులెట్ బ్యాంక్, క్యాపిటల్ మేనేజ్మెంట్ సర్వీసెస్, ఫ్లిప్కార్ట్ ప్రతినిధులు రైతు ఉత్పత్తులకు విలువ జోడించి అత్యధిక ఆదాయం పొందే మార్గాలపై సమావేశంలో వివరించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతు ఉత్పత్తి సంస్థల సభ్యుల ఆలోచనలు కనుగుణంగా వారి ఉత్పత్తులకు అధిక విలువ జోడించి, అధిక ఆదాయం పొందేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ఆయా సంస్థల ప్రతిపాదనలపై చర్చించారు. త్వరలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) తో ఆయా కంపెనీలు యం ఓ యు లు చేసేందుకు సమావేశంలో నిర్ణయించారు. మహిళలు ఉత్పత్తి చేసే ఉత్పత్తులకు అధిక ఆదాయం పొందేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటామని వారు సూచించారు ఈ సమావేశంలో సెర్ప్ సీఈవో కరుణ, డైరెక్టర్ పద్మావతి, ఐఏఎం బెంగళూరు ప్రొఫెసర్ త్రిలోచనాశాస్త్రి, మిల్లెట్ బ్యాక్స్ సీఈవో శ్రీమతి విశాల, క్యాపిటల్ మేనేజ్మెంట్ సర్వీసెస్ సీఈవో శ్రీమతి రజిని, డైరెక్టర్ హెచ్ యస్ విశ్వనాథ్, ఫ్లిప్కార్ట్ ప్రాజెక్ట్ హెడ్ దీపూజ్యోషి పాల్గొన్నారు.

## కుమారధార తీర్థ ముక్కోటిపై అదనపు ఈవో సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి, తిరుమల:

మార్చి 14వ తేదిన తిరుమలలో జరగనున్న కుమారధార తీర్థ ముక్కోటి పై టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి గురువారం తిరుమలలోని అన్నమయ్య భవన్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమారధార తీర్థ ముక్కోటికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. 14వ తేది ఉదయం 6 గంటల నుండి 12 గంటల వరకు మాత్రమే భక్తులను కుమారధార తీర్థానికి అనుమతిస్తామన్నారు. అధికబరువు, ఆస్తమా, గుండె సంబంధిత సమస్యలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు, చిన్నపిల్లలు, వృద్ధుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని అటవీ మార్గంలో ఈ తీర్థానికి నడిచి వెళ్లడానికి అనుమతించమని తెలిపారు. పాపవినాశనం నుండి కుమారధార తీర్థం వరకు అక్కడక్కడ భద్రతా సిబ్బందిని వుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.మార్గమధ్యంలో తాగునీటిని అందుబాటులో ఉంచాలని, అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో పాపవినాశనం డ్యామ్ వద్ద ఉదయం 6 గంటల నుండి భక్తులకు పొంగళి, ఉప్మా, సాంబారన్నం, పెరుగన్నం, పాలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన షెడ్లు, మార్గమధ్యలో నిచ్చెనలు, తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో భక్తులకు అందుబాటులో ఉండేందుకు వీలుగా అంబులెన్స్‌లు, డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందితోపాటు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు లోకనాథం, రాజేంద్ర, ట్రాన్స్ పోర్ట్ జీఎం శేషారెడ్డి, వీజీవోలు రామ్ కుమార్, సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ గెలుపై ధీమా...

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి:

ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుపై ఆలపాటి రాజేంద్రప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. 68 శాతం ఓటింగ్ జరగడంపై రాజేంద్రప్రసాద్ హర్షం బులిబుచ్చారు. చంద్రబాబు పాలన ప్రజా పాలన కాబట్టే తమకు గెలుపునందించబోతున్నారని ఆలపాటి రాజ తెలిపారు. ప్రత్యర్థులెవరనేది కాదు ప్రగతికి ఓటేయాలని మేము నినదించామని చెప్పారు. టీడీపీ నేతలతో కలిసి కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎన్నికల్లో తనకు సహకరించిన కూటమి నేతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లిమాజీ మంత్రి ఆలపాటి రాజలితోపాటు ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు, మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు , ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

# గురుకులాలపై నిరంతర పర్యవేక్షణ

- బీసీ బిడ్డలకు నాణ్యమైన విద్య, భద్రత కల్పనే సీఎంచంద్రబాబు లక్ష్యం
- రాష్ట్ర సచివాలయం నుంచి పర్యవేక్షణ
- ఏటా గురుకులాల సీట్లకు పెరుగుతున్న డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి

: బీసీ బిడ్డల చదువుపై సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మహాత్మా బాపూజీ గురుకుల విద్యాలయాలపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తోంది. నాణ్యమైన విద్య అందిచడమే కాకుండా ఆహార, వసతి భద్రత కల్పించేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటోంది. వెనుకబడిన తరగతులను అన్ని రంగాలతో పాటు విద్యలోనూ ముందుకు తీసుకురావాలన్న లక్ష్యంతో అన్న ఎన్టీఆర్ బీసీ హాస్టళ్లకు, గురుకులాలకు శ్రీకారం చుట్టారు. పేదరికంతో బీసీ బిడ్డలు విద్యకు దూరం కాకుడదన్న సదుద్దేశంతో ఎన్టీఆర్ హాస్టళ్లను, గురుకులాలను ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు సైతం బీసీ విద్యార్థుల చదువులపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 108 ఎంజేపీ స్కూళ్లు ఉండగా, వాటిలో 106 టీడీపీ ప్రభుత్వాలే మంజూరు చేశాయి. బీసీ విద్యార్థుల విద్యోన్నతికి టీడీపీ ప్రభుత్వాలు ఎంతటి ప్రాధాన్యమిస్తున్నాయో ఇట్టే అర్థమవుతుంది. కేవలం గురుకులాల స్థాపనతోనే సరిపెట్టకుండా నాణ్యమైన విద్య, భోజన, వసతితో పాటు నిరంతరం విద్యుత్ సదుపాయం ఉండేలా చర్యలు తీసుకుంది. విద్యార్థులకు భద్రతకు భరోసా కల్పించేలా సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వం గురుకులాల్లో సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేయిస్తోంది. పరిశుభ్రమైన తాగునీటిని అందించడానికి ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటోంది. దీంట్లో భాగంగా ఇప్పటికే పలు గురుకుల పాఠశాలలో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేశారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులతో స్టడీ అవర్లు నిర్వహిస్తోంది. రాష్ట్రంలో వ్యాప్తంగా ఉన్న అన్ని గురుకుల పాఠశాలల్లోనూ కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటు చేస్తోంది. తొలి విడతగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 25 గురుకులాల్లో కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటు చేశారు. త్వరలో మిగిలిన పాఠశాలల్లోనూ ల్యాబ్ లు ఏర్పాటు చేయబోతున్నారు. ఇందుకోసం కోట్లాది రూపాయలను ప్రభుత్వం వెచ్చిస్తోంది. బీసీ విద్యార్థులకు వెచ్చించే ప్రతి రూపాయి సద్వినియోగం కావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం గురుకులాలపై నిరంతర పర్యవేక్షణ చేయిస్తోంది. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆధ్వర్యంలో గురుకుల కార్యదర్శి నేతృత్వంలో రాష్ట్ర సచివాలయం నుంచి పర్యవేక్షణ చేస్తున్నారు. గురుకులా నిర్వహణపై ప్రతి ఎంజేపీ స్కూల్ నుంచి ఏ రోజుకారోజు వాట్సాప్ ద్వారా ఫొటోలు తెప్పించుకుంటున్నారు. ఫొటోలు పరిశీలిస్తూ.. నిబంధనలు అతిక్రమిస్తే వెంటనే సరిదిద్దేలా సూచనలు చేస్తున్నారు. నిరంతరం పకడ్బందీ పర్యవేక్షణతో ఎంజేపీ స్కూళ్ల నిర్వహణపై ప్రశంసలు వెల్లువెత్తున్నాయి.

### రోజూ ఫొటోలు పంపాల్సిందే...

బీసీ విద్యార్థుల భద్రతకు చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తోంది. దీనిలో భాగంగా గురుకులా నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించింది. ఒకవైపు జిల్లా అధికారులు తరుచూ విజిట్ చేస్తున్నా... స్వయంగా గురుకుల సిబ్బందే బాధ్యత వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మరుగుదొడ్లు, బాత్రూమ్ లు, పరిసరాల శుభ్రత, మెనూ అమలు, ఆహార్యం నాణ్యత, స్టడీ అవర్ల నిర్వహణ ఇలా అన్నింటిపైనా వాట్సాప్ ద్వారా ఫొటోలను నేరుగా గురుకుల కార్యదర్శికి పంపేలా ఆదేశాలు జారీచేసింది. ప్రతి రోజూ శుభ్రపరిచిన మరుగుదొడ్లు, బాత్ రూమ్ ల ఫొటోలను గురుకులాల వార్డెన్లు అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. మెనూ ప్రకారం ఆహారం తయారు చేసి, సిబ్బంది వాటిని రుచి చూసిన తరవాత విద్యార్థులకు అందిస్తారు. ఈ ఫొటో కూడా పంపాల్సి ఉంటుంది. స్టడీ అవర్ల నిర్వహణతో విశ్రాంతి గదుల శుభ్రతపైనా కూడా ఫొటోలు అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ ఫొటోలను మంత్రి సవిత, గురుకుల కార్యదర్శి మాధవీలత ఎప్పకప్పుడు పరిశీలిస్తూ, తగిన సలహాలు సూచనలు అందజేస్తుంటారు.

### గురుకుల సీట్లకు విపరీతమైన డిమాండ్

కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా బీసీ బిడ్డలకు ఎంజేపీ స్కూళ్ల ద్వారా సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వం నాణ్యమైన విద్యనందిస్తోంది. నిష్ణాతులైన ఉపాధ్యాయుల బోధనతో ప్రతి ఏటా టెన్త్, ఇంటర్, డిగ్రీలో ఎంజేపీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు రాబడుతున్నాయి. ముఖ్యంగా టెన్త్ లో ఏటా వంద శాతం మేర ఫలితాలు వస్తున్నాయి. ఎంజేపీ విద్యార్థులు విద్యలో రాణిస్తూనే క్రీడల్లోనూ నైపుణ్యం ప్రదర్శిస్తున్నారు. ఎందరో విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడల్లో సత్తా చాటుతున్నారు. దీంతో ఎంజేపీ స్కూళ్లలో తమ పిల్లలను చేర్చడానికి విద్యార్థుల తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. ప్రతి ఏటా ఎంజేపీ స్కూళ్లలో ప్రవేశాలకు నిర్వహించే ఎంట్రన్స్ టెస్ట్ ల్లో వేలాది మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. రాబోయే విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న గురుకులాల ప్రవేశ పరీక్షలకు అత్యధిక మంది విద్యార్థులు హాజరవుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వస్తున్న డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నూతన ఎంజేపీ స్కూళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటోంది. గడిచిన ఎనిమిది నెలల కాలంలో పెనుకొండలోని రాంపురంలోనూ, నెల్లూరు జిల్లా ఆత్మకూరులోనూ నూతన గురుకులాల స్కూళ్లను చంద్రబాబు ప్రభుత్వం ప్రారంభించింది.

## శివాలయం సకాలంలో పూర్తవ్వాలంటూ శాసనసభ్యులు బాలరాజు ప్రత్యేక పూజలు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



శ్రీ బాల త్రిపుర సుందరి సమేత చంద్రమౌళీశ్వర స్వామి వారి దేవస్థానం-జీలుగుమిల్లి నందు నూతన శివ ఆలయం నిర్మాణం సకాలంలో పూర్తవాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు చేశారు. దేవాలయం గత కొంతకాలం నుండి అనేక ఏర్పాట్లు కలిగినప్పటికీ ముందుకు వెళ్లకపోవడంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు. పూజలు హెూమాలు అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు. ఇప్పటికైనా ఈ ఆలయం పూర్తిచేసుకుని భక్తులకు అందుబాటులోకి రావాలని పలువురు పూజలు నిర్వహించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి నాయకులు ఓటు హక్కు వినియోగం

ప్రజాభూమి, కామవరపుకోట



కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి మొదటిసారిగా ఎన్నికల నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి యువత తమ ఓటు హక్కును వినియోగిం చుకుంటున్నారు. చింతలపూడి మాజీ ఏఎంసి చైర్మన్ కోనూరు వెంకట సుబ్బారావు నుండి ఓటర్ స్లిప్ కూటమి నాయకులనుంచి తీసుకుని పట్టాబద్రుల ఎలక్షన్ కామవరపుకోట జడ్పీ హై స్కూల్ 279 బూత్ లో మొదటి ప్రాధాన్యత ఓటును కూటమి అభ్యర్ధికి మొదటి ఓటు వేసి , ఓట్ హక్కు అబ్బూరి లక్ష్మీనారాయణ, కోనేరు జయ బాబు వినియోగించ ఎకున్నారు.

## వేలేరుపాడు లో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో 81.31% పోలింగ్ నమోదు

ప్రజాభూమి, వేలేరుపాడు





ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ పోలింగ్ వేలేరు పాడులో గురువారం జరిగింది. పోలింగ్ శాతం 81.31% జరిగినట్లు తాసిల్దార్ డి వి సత్యనారాయణ తెలిపారు. మండలంలో మొత్తం 190 ఓట్లు గాను 161 ఓట్లు నమోదయాయని ఇందులో 110 మంది పురుషులు కాగా, 51 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు తాసిల్దార్ తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

ప్రజాభూమి, బుట్టాయగూడెం



ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టబద్దలు ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన రెండు పోలింగ్ బూత్ (నెం. 252,253) లలో గురువారం ఎన్నికల పోలింగ్ ప్రక్రియ నిర్వహించారు. బుట్టాయగూడెం తహసిల్దార్ పీవీ. చలపతిరావు పోలింగ్ సరళిని వివరిస్తూ 252 పోలింగ్ బూత్ లో మొత్తం 547 ఓట్లు కాగా వీటిలో 218 పురుష ఓటర్లు, 184 మహిళా ఓటర్లు మొత్తం 402 మంది (73.49%) తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. 253 పోలింగ్ బూత్ లో మొత్తం 489 ఓట్లు ఉండగా, వాటిలో 190 పురుష ఓటర్లు , 154 మహిళా ఓటర్లు, మొత్తం 344 మంది (70.35%) తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నట్లు తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని చెప్పారు. రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు తన ఓటు హక్కును బుట్టాయిగూడెంలో వినియోగించుకున్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి కళ్యాణం

ప్రజాభూమి, జీలుగుమిల్లి





అంగరంగ వైభవంగా తాడువాయి వీరన్న కళ్యాణ మహెూత్సవం నిర్వహించారు. జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవంలో భాగంగా ఉదయం నుండి స్వామివారికి అమ్మవారికి అభిషేకములు కుంకుమ పూజలు నిత్య హెూమములు నిర్వహించారు. ఆలయ కమిటీ తెలిపారు. అంతేకాక శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి వారి గ్రామోత్సవం( ఊరేగింపు) మరియు ఖాళీకాంతర ప్రదర్శన కూడా జరుగుతుందని ఇంకా కోలాట ప్రదర్శన కూడా ఏర్పాటు చేశామని అన్నారు. అలాగే రాత్రికి సత్య హరిచంద్ర నాటక ప్రదర్శన జరుగునని అన్నారు అలాగే నాలుగో రోజు 5వ రోజు కూడా మంచి కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగును అని తెలిపారు. అంతేగాక ఈ ఆలయ చరిత్ర చాలా పెద్దదని ఎన్నో సంవత్సరాల నుండి జరుగుతున్న ఈ మహెూత్సవాలు మాఆధ్వర్యంలో జరగడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ప్రశాంతంగా జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.





మండలంలోని రేఖపల్లి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరం నందు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా అధికారుల సమక్షంలో జరిగాయి. మండలంలో పురుషులు 233 మంది పట్ట భద్రులు ఉండగా, స్త్రీలు 95 మంది పట్ట బద్రులు ఉండగా, మొత్తం 328 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవల్సి ఉండగా, పురుషులు 202 మంది, స్త్రీలు 87 మంది, మొత్తం 289 మంది తమ ఓటు హక్కును వినియోగించు కోగా, మొత్తం 88.10 మండల పోలింగ్ శాతం నమోదు అయింది. జరిగిన ఈ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు స్థానిక ఎస్ఐ సంతోష్ కుమార్ తమ పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## గడ్డి వాము దగ్ధం చేసిన తాగు బోతులు

ప్రజాభూమి,వి.ఆర్.పురం

మొద్దుగూడెం గ్రామానికి చెందిన ముల్లి కన్నయ్య అనె పేద రైతుకి చెందిన 5 ఎకరాల గడ్డివామును, ఇద్దరు తాగు భోతులు చేసిన పనికి గురువారం పూర్తీగా దగ్ధం అయ్యింది. దయచేసి తాగు భోతు మహారాజులకి మీరు తాగండి తాగి ఊగండీ కాని, ఇలాంటి వెదవ పనులు చేయకండి దయచేసీ ప్లీజ్ ఏ ఒక్క తాగుబోతొడు చేసిన పనికి అందరికి మచ్చ తెచ్చిపెడతుందాని బాధిత రైతు వాపోయాడు. దయచేసి అదికారులు స్పందించి మా పొలంలొ ఇటువంటివి మరల పునరార్భంతం కాకుండా తగుచర్యలు తీసుకొగలరని రైతు ఆవేదన వ్యక్తంచేస్తున్నాడు.



## ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షణ చేస్తున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి

ఎమ్మెల్సీ కేంద్రాలను పరిశీలన అనంతరం పోలవరం శాసనసభ్యులు బాలరాజు జీలుగుమిల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 251 పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. పోలవరం నియోజవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షణ శాసనసభ్యులు చిర్రి బాలరాజు మరియు ఎమ్మెల్సీ అబ్జర్వర్ పుచ్చకాయలు విజయ్ పోలవరం పరిశీలకులు వెంకట నారాయణ ఉన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవి , జనసేన



మండల అధ్యక్షులు మండలపసుపులేటి రాము,టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి రాజబాబు ఉన్నారు. పలు కేంద్రలలో వాటర్ల స్లిప్పులను పర్యవేక్షిస్తూ అంద



జేశారు. ప్రెసిడెంట్ తోట రవి , టౌన్ ప్రెసిడెంట్ మాదేపల్లి శీను , జేష్ట రామకృష్ణ, పారేపల్లి నరేష్, సుబ్రమణ్యం ,శీను , ఏపూరి సతీష్ , దాకరపు మధు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితుల పొట్ట కొట్టాలని చూస్తున్నారు (వైస్ ఎంపీపీ, వడ్డీ గూడెం సర్పంచ్)

- పోలవరం ప్రాజెక్టు కొరకు సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు అన్యాయం చేస్తారా ?
- ముంపులో ఉన్న ప్రతి ఒక్క కుటుంబం నిర్వాసితులేనని అధికారులకు తెలియదా ?
- అన్ని సర్వేల్లో అందరి పేర్లు ఉన్నప్పుడు ఈ గ్రామసభ జాబితాలో పేర్లు ఎందుకు లేవు?
- అందరి పేర్లు లేకుండా గ్రామసభ నిర్వహిస్తే ఆందోళన చేయటానికి సిద్ధంగా ఉన్నాం.



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

పోలవరం ముంపు బాధితులతో అధికారులు చెలగాటం ఆడుతున్నారని, సర్వం కోల్పోయి ప్రతి ఏటా నానా ఇబ్బందులు పడుతుంటే బాధితులపై అధికారులు చిన్నచూపు చూస్తున్నారని, పోలవరం ముంపులో ఉన్న బాధితులు పనులు లేక తలోదారి పోతుంటే వాళ్లు పేర్లు తొలగించి వాళ్ల పొట్ట కొట్టాలని చూస్తున్నారని, స్థానిక వైఎస్ ఎంపీపీ ముత్యాల భవాని, వడ్డీగూడెం పంచాయితీ సర్పంచ్ సొడి నరసమ్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యల పై గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వారు మాట్లాడుతూ ఇటీవల అధికారులు ఆర్ అండ్ ఆర్ పెర్ల జాబితాను విడుదల చేశారని, జాబితాలో వి ఆర్ పురం మండలంలో కొంతమందికే




పరిహారం ఇచ్చేలా జాబితా తయారు చేయటం విచారకరం అని, ఈ విషయమై ప్రజాప్రతినిదులుగా మేము ఖండిస్తూ ఉన్నామని అన్నారు. పోలవరం ప్రాజెక్టు కొరకు సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు అన్యాయం చేస్తారా ? ముంపులో ఉన్న ప్రతి ఒక్క కుటుంబం నిర్వాసితులేనని అధికారులకు తెలియదా ? స్థానిక అధికారులు అక్కసు తో చేశారని పిస్తుందని, పోలవరం ఆర్ అండ్ జాబితాలో ప్యాకేజీ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వలన కొందరి పేర్లు జాబితాలో మిస్ అయ్యాయని, అన్ని సర్వేల్లో అందరి పేర్లు ఉన్నప్పుడు ఈ గ్రామసభ జాబితాలో పేర్లు ఎందుకు లేవు అని, అందరి పేర్లు లేకుండా గ్రామసభ నిర్వహిస్తే ఆందోళన చేయటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ముంపు ప్రాంతాల సంబంధిత ప్రజలు బ్రతుకుతెరువు కోసం ఎక్కడికి వెళ్లి నివసించినా వారంతా పోలవరం నిర్వాసితులుగా పరిగణించాలి అని స్వయంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించారని, ఇప్పుడు ఈ ప్రభుత్వం నిర్వాసితులు పట్ల చిన్నచూపు చూస్తుందని వారు విమర్శించారు.

## కలెక్టర్ ను కలిసిన ఏపీ ఎన్జీవో సంఘ నేతలు

### ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ

### కలెక్టర్ చేతుల మీదుగా మహిళలకు క్రీడా పోటీలు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



వచ్చే మార్చి 8వ తారీఖున జరగబోవు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీ ఎన్జీవో సంఘ నేతలు జిల్లా కలెక్టర్ షన్మోహన్ ను కలిసారు. మహిళా దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహణతోపాటు మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అలాగే మహిళలకు ఆటల పోటీలు నిమిత్తం మార్చి 5, 6 తేదీలలో రెండు రోజులు మహిళా ఉద్యోగులకు ప్రత్యేక సెలవు దినములుగా ప్రకటించేందుకు కూడా అనుమతి ఇచ్చారు. ఈ ఆటల పోటీలను స్పోర్ట్స్అథారిటీ ఆఫ్ ఇండియా గ్రౌండ్స్ లో కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు కూడా అంగీకరించారు. ఈ మేరకు అనుమతి కొరకు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎన్జీఓ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు రామ్మోహన్రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోశాధికారి వై పద్మ మీనాక్షి, ఉపాధ్యక్షులు సరేలే చంద్ర రావు, జిల్లా ఉమెన్స్ వింగ్ అధ్యక్షురాలు సుజాత, కన్వీనర్స్ దేవి, దుర్గా, లక్ష్మీ, భారతి ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల శిబిరాలను సందర్శించిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

### ఎన్డీఏ శ్రేణులతో కలిసి కాకినాడ అర్బన్ నియోజకవర్గ వ్యాప్తంగా

### ఎన్నికల జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను సందర్శన

### ఉదయం నుంచి శ్రేణులను అప్రమత్తం చేసి కూటమి ఎమ్మెల్సీ

### అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపుకు సూచనలు

### ఎన్నికల సరళిని పరిశీలించి, ఎన్డీఏ శ్రేణులకు తగు సూచనలు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ సిటీ నియోజకవర్గ శాసనసభ్యులు వనమాడి కొండబాబు గురువారం జరుగుతున్న ఉభయగోదావరి జిల్లాల పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్ధిగా పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖరం గెలుపు కోసం ఎన్డీఏ శ్రేణులతో సమన్వయంతో, సమిష్టిగా ముందుకెళుతూ ఉదయం నుండే ఎన్నికల జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను ఎన్డీఏ శ్రేణులతో కలిసి సందర్శించి, పోలింగ్ శాతాన్ని పరిశీలించి పోలింగ్ జరుగుతున్న తీరును ఎన్నికల అధికారిని అడిగి తెలుసుకున్నారు, అలానే అధిక శాతం ఓటింగ్ జరిగేలా పట్టభద్రులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకుని పేరాబత్తుల రాజశేఖరం గెలుపు కోసం అందరూ కృషి చేయాలని ఎన్డీఏ శ్రేణులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్, డివిజన్, స్థాయి నాయకులు కూటమి కార్యకర్తలు, పట్టబద్రులు పాల్గొన్నారు.

## నన్నయలో 4 నుండి నారీ ఫెస్ట్ పోటీలు ప్రారంభం

### మూడు రోజులు మహిళలందరూ ఉత్సాహంగా పాల్గొనాలిలి

### నన్నయ వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు మూడు రోజులు పాటు నారీ ఫెస్ట్ పేరుతో మహిళలకు వివిధ కార్యక్రమాలు, పోటీలు నిర్వహిస్తున్నామని మహిళలందరూ సంయుక్తంగా ఉత్సాహంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొని నారీ ఫెస్ట్ ను విజయవంతం చేయాలని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ పిలుపునిచ్చారు. మార్చి 4తేది న మామ్మ మనవరాలు ఫ్యాషన్ షో, హెల్దీ బేబీ పోటీలు స్థానిక మహిళలందరూ ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మార్చి 4వ తేదీన నారీ ఫెస్ట్ పోటీలు ప్రారంభమవుతాయని, రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లోని మహిళలందరూ ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ తెలిపారు. గురువారం దీనికి సంబంధించిన వివరాలను ఆమె తెలియజేస్తూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. దీనిలో భాగంగా మార్చి 4వ తేదీన యూనివర్సిటీ సెమినార్ హాల్లో హెల్దీ బేబీ పోటీలు మరియు కన్వెన్షన్ సెంటర్లో మామ్మ (అమ్మమ్మ నాన్నమ్మ), మనవరాలు ఫ్యాషన్ షో పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీలకు రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాలలోని ఆడ శిశువుల నుండి వృద్ధ మహిళల వరకు అందరూ పాల్గొనవచ్చునని చెప్పారు. హెల్దీ బేబీ ఆరోగ్యకరమైన శిశువుల ప్రదర్శనలో 5 సంవత్సరాలోపు (ఆడ, మగ) శిశువులు పాల్గొనేందుకు అర్హులన్నారు. మామ్మ మనవరాలు ఫ్యాషన్ షోలో మామ్మ వయస్సు 60 నుండి 80 సంవత్సరాలు మరియు మనవరాలు వయస్సు 5 నుండి 10 సంవత్సరాలు మధ్య ఉండాలన్నారు. మహిళల్లో ఉత్సాహాన్ని చైతన్యాన్ని కలిగించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, స్థానిక మహిళలందరూ ఈ పోటీలలో పాల్గొనాలని వీసీ పిలుపునిచ్చారు. మార్చి 3వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 150 లుగా నిర్ణయించారన్నారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబ్సైట్ ను లేదా యూనివర్సిటీ ఉమెన్స్ సెల్ ను సంప్రదించాలన్నారు. పూర్తి వివరాలు హెల్దీ బేబీ పోటీలకు ౦91 6305789433, మామ్మ మనవరాలు పోటీలకు ౦91 99126 62500 తెలియజేస్తారని చెప్పారు.

#### క్యాంపస్ మహిళలకు ప్రత్యేక పోటీలు

ఆదికవి నన్నయ యూనివర్సిటీ రాజమహేంద్రవరం కాకినాడ తాడేపల్లిగూడెం క్యాంపస్ లోని మహిళా విద్యార్థులకు, సిబ్బందికి ప్రత్యేక పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనిలో గ్రూప్ సింగింగ్, ఫ్యాషన్ షో, స్కిట్ మరియు డాన్స్ వంటి పోటీలు ఉంటాయన్నారు. క్యాంపస్ సిబ్బంది మరియు విద్యార్థులు ఫ్రీ రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు అని అన్నారు. అలాగే స్థానిక పాఠశాలలో కూడా వివిధ పోటీలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించామన్నారు. 5 తేది న వర్సిటీ, అనుబంధ కళాశాలల సిబ్బందికి పోటీలు మార్చి 5వ తేదీన ఆదికవి నన్నయ యూనివర్సిటీ మరియు అనుబంధ కళాశాలల మహిళా సిబ్బందికి వివిధ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. సృజనాత్మక చేతిపనులు, చిరుధాన్యాలతో ఆహార పదార్థాలు తయారీ, పూల అలంకరణ వంటి పోటీలు యూనివర్సిటీలో జరుగుతాయి అన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు విశ్వవిద్యాలయ కుటుంబానికి చెందిన మహిళా సభ్యులు 4వ తేదీలోపు రూ.100 చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించు కోవాలన్నారు. మార్చి 6 తేది న నారీ ఫెస్ట్ వేడుకలు మార్చి 6వ తేదీన ఆదికవి నన్నయ యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహిస్తామని వీసీ తెలియజేశారు. విశ్వవిద్యాలయం నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు నారీ ఫెస్ట్ కార్యక్రమంలో యూనివర్సిటీ జ్ఞాపకాలను, సర్టిఫికెట్లను అందజేస్తారని అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలను యూనివర్సిటీ ఉమెన్స్ సెల్ ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. మహిళలందరూ ఈ కార్యక్రమానికి హాజరై నారీ ఫెస్ట్ ను జయప్రదం చేయాలని సూచించారు.

## పిఠాపురం గ్రాడ్యుకేషన్ ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఓటుకు నోటు ఓటర్ కి నోటు పంచుతున్న టిడిపి నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం లో పిఠాపురం టౌన్ లోఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఓటర్ ని ప్రభావితం చేసేందుకు పిఠాపురం పట్టణం ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ స్కూల్లో ఎదురుగుంట ఉన్న మున్సిపల్ కళ్యాణ్ మండపంలో టిడిపి నాయకులు డబ్బులు పంపిణీ చేస్తున్నారు.. పిఠాపురంనియోజకవర్గ ఎమ్మెల్యే ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రాదినిత్యం వహిస్తూ తున్న పిఠాపురం నియోజకవర్గం బూత్ నెంబర్ 96, 97, 93, బూతులో తెలుగుదేశం జనసేన కార్యకర్తలు డబ్బులు పంచుతున్నారు. ఈ విషయంపై టిడిపి నాయకులు వివరణ అడగ్గా బూతు ఏజెంట్లు ఎవరైతే ఉన్నారో వాళ్లకి భోజనాలకు సంబంధించి డబ్బులు ఇవ్వడం జరిగింది తప్ప ఏ వాటర్ కి డబ్బులు ఇవ్వలేదని టిడిపి జనసేన నాయకులు అన్నారు.

## యడ్లపల్లి సత్య ప్రణవిని సత్కరించిన ఎమ్మెల్యే జ్యోతులు నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



ఈనెల 22వ తేదీన విజయవాడలో సంస్కార భారతి, సుమధుర కళానికేతన్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి శాస్త్రీయ నృత్య పోటీలలో 361 మంది చిన్నారులు నృత్య ప్రదర్శనలు ఇవ్వగా ప్రథమ బహుమతి సాధించిన జగ్గంపేట కు చెందిన చిరంజీవి యడ్లపల్లి సత్య ప్రణవిని జగ్గంపేటరావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శాలువాతో ఘనంగా సత్కరించి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేట శ్రీ సీతారత్న లలిత కళ నృత్య నికేతన్ లో నాత్యాచారిణి ముల్లపూడి విజయలక్ష్మి వద్ద నృత్యం నేర్చుకుని చిన్న వయసులోనే రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపరిచిన చిరంజీవి సత్య ప్రణవిని ఆశీర్వదించి మరెన్నో ఉన్నత ప్రదర్శనలిచ్చి జగ్గంపేట ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, సుంకవిల్లి రాజు, బద్ది సురేష్, బత్తులస్వామి, దాట్ల సుబ్బరాజు, ముల్లపూడి ఈశ్వరి, చిన్నారి తల్లిదండ్రులు యడ్లపల్లి రాజేష్, సూర్య కళ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకున్న వరుపుల తమ్మయ్య బాబు



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఉభయగోదావరి జిల్లాల పట్టా బదులు ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ప్రతిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు గురువారం ఏలేశ్వరం మండలం రమణయ్యపేట పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్లో తన ఓటు హక్కును వినియోగించు కొన్నారు.

## జగ్గంపేట లో ఎమ్మెల్సీ ఎన్నికల శిబిరాన్ని సందర్శించిన తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ తుమ్మలపల్లి రమేష్ ఈరోజు జరుగుతున్న ఉభయగోదావరి జిల్లాల పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖరం గెలుపు కోసం ఎన్డీఏ శ్రేణులతో సమన్వయంతో, సమిష్టిగా ముందుకెళుతూ ఎన్నికల జరుగుతున్న జగ్గంపేట మండల కేంద్రాలను జనసేన తెలుగుదేశం నాయకులు తో కలిసి సందర్శించి, పోలింగ్ శాతాన్ని పరిశీలించి పోలింగ్ జరుగుతున్న తీరును ఎన్నికల అధికారిని అడిగి తెలుసుకున్నారు, అలానే అధిక శాతం ఓటింగ్ జరిగేలా ప్రతి గ్రామం నుండి పట్టభద్రులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి అని కోరారు. అలాగే ఈ సందర్భంగా ఫిజికల్లీ ఛాలెంజెడ్ పర్సన్స్ ని తుమ్మలపల్లి రమేష్ ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు ఉన్నారు

## లింగోద్భవ సమయంలో జ్యోతిర్లింగాలకు ప్రత్యేక పూజలు

ప్రజా భూమి జగ్గంపేట





మహాశివరాత్రి సందర్భంగా రాత్రి 10 గంటల నుండి లింగోద్వం సమయంలో కోటి లింగేశ్వరుడికి, ద్వాదశ జ్యోతిర్లింగాలకు పంచామృత అభిషేకం నిర్వహిస్తున్న కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతీమణి లక్ష్మీదేవి, తనయుడు అనీష్ నెహ్రూ

## మహాశివరాత్రి పుణ్య స్థానాలకు వచ్చిన భక్తులలో తప్పిపోయిన అబ్బాయి మొల్లేరు మల్లవరంలో ఉన్నాడు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం లో మహాశివరాత్రి పుణ్య స్నానాలలో పై తెలిపిన అబ్బాయి తప్పిపోయాడు. ఈ అబ్బాయి గంగవరం మండలం మొల్లేరు మల్లవరానికి చెందిన గ్రామంలో ఆ కుటుంబానికి చెందిన వారికి దొరికినట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అబ్బాయి ఆచూకీ కావలసినవారు గంగవరం మండలం కొల్లేరు మండలం మొల్లేరు మల్లవరం లో ఉన్నట్లు ఆ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ అబ్బాయి గురించి వారి కుటుంబ సభ్యులకు తెలపాలనుకుంటే ఈ క్రింది నెంబర్కు 9490155424 ఫోన్ చేయవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల శిబిరాలను సందర్శించిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని, ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా గురువారం పిలుపు నిచ్చారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని 4 మండలాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాలను నియోజకవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబు, ప్రత్యేక పరిశీలకులు గంటా నూకరాజు, జనసేన ఇన్చార్జి వరుపుల తమ్మయ్యబాబు , నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి సింగిలిదేవి సత్తిరాజు మరియు ఎన్డీఏ కూటమి శ్రేణులతో కలిసి సందర్శించి, నాయకులకు దిశానిర్దేశం చేశారు. పోలింగ్ సరళిపై ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకుని, ఓటింగ్



శాతంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధిక శాతం ఓటింగ్ జరిగేలా చూడాలని పార్టీ శ్రేణులకు సూచనలు ఇచ్చారు. ఉదయం నుంచి టిడిపి శ్రేణులను అప్రమత్తం చేసి



కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపు సునాయాసంగా దక్కేలా సూచనలు, సలహాలు ఇచ్చారు. పట్టబద్రులు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం మండలంలో ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలలో 74.75 శాతం పోలింగ్ నమోదు

### ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు. ఎన్నికల అధికారి మండల తాసిల్దార్ కే. కుశరాజ్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిసాయి. ఈ ఎన్నికల్లో 1929 మంది ఓటర్లు ఉండగా 1442 మంది వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, ఏలేశ్వరం తాసిల్దార్ కె కుశరాజ్ 74.75 ఓటింగ్ శాతం నమోదైనట్లు పేర్కొన్నారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం పిడిఎఫ్ అభ్యర్థి డి వి రాఘవులు మధ్య పోటీ నువ్వా నేనా అన్న విధంగా సాగింది. ఏలేశ్వరం మండలంలో 16,17, 18 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. 16వ పోలింగ్ స్టేషన్లో 807 మంది వాటర్లో ఉండగా 43 మంది పురుషులు 213 మంది స్త్రీలు మొత్తం కలిపి 616 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 17వ పోలింగ్ స్టేషన్లో 640 మంది ఓటర్లు ఉండగా 299 పురుషులు 163 మంది స్త్రీలు కలిపి 462 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు అలాగే 18 పోలింగ్ స్టేషన్లో 482 మంది ఓటర్లు ఉండగా 240 మంది పురుషులు 124 మంది స్త్రీలు వెరసి 364 మంది పట్టభద్రులు తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారు. మొత్తం 1929 మంది వాటర్లో ఉండగా పురుషులు 942 మంది స్త్రీలు 500 మంది వైరస్ 1442 మంది పట్టభద్రులు ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగిం చుకొని ఏలేశ్వరం మండలంలో 74. 75 శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారి ఏలేశ్వరం ఇంచార్జ్ తాసిల్దార్ కె. కుశరాజ్ తెలిపారు. ఈ ఎన్నికలలో మండలంలోని ఒక ట్రాన్స్ జెండర్ ఓటు ఉండగా ఆమె తన ఓటును సద్వినియోగపరచుకోలేదని ఎన్నికల అధికారి తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏలేశ్వరం ఎస్సై ఎన్. రామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు. గతంలో ఎన్నడూ ఎరుగని విధంగా ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు ఏలేశ్వరం మండలంలో పకడ్బందీగా జరిగినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి..

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



తూర్పు - పశ్చిమగోదావరి జిల్లాల పట్టబద్రుల నియోజకవర్గానికి జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియల భాగంగా కాకినాడ శ్రీనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మోడల్ పాఠశాల పోలింగ్ బూత్ నెంబర్ 106లో మధ్యాహ్నం సాధారణ పౌరులతో కలిసి క్యూలైన్ లో నుంచుని ఆయన తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కాకినాడ జిల్లాలో 98 కేంద్రాలను ఉదయం 8 గంటల నుంచి పోలింగ్ ప్రక్రియ అంతా ప్రశాంతంగా సాగుతుందన్నారు. కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ నుంచి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న పోలింగ్ ప్రక్రియ సరళిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ అర్బన్ తహశీల్దార్ వి. జితేంద్ర ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం తథ్యం

### ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులు అందరికీ ధన్యవాదాలు తెలియజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రతి ఒక్క పట్టభద్రుడికి తెలుగుదేశం పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో 9 పోలింగ్ బూత్ లు ఉన్నాయని మొత్తం 6250 మంది ఓటర్లు ఉండగా 4,615 ఓటు హక్కు వినియోగించుకున్నారని జగ్గంపేట నియోజకవర్గంలో 74 శాతం పోలింగ్ నమోదయిందని అన్నారు. ఓటింగ్ సరళిని బట్టి కుటమి అభ్యర్థి రాజశేఖర్ ఎన్నికల కౌంటింగ్ వరకు వేచి చూడవలసిన అవసరం లేదని ఆయన గెలుపు తథ్యం అని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, సుంకవిల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల శిబిరాలను సందర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్



ప్రజా భూమి జగ్గంపేట

ప్రజాస్వామ్యంలో ఓటు విలువైన హక్కు అనిప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలి అని జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేటలో 13, 14, 15 బూతులలో ఎమ్మెల్సీ ఎన్నికల శిబిరాలను సందర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ఎన్డీఏ శ్రేణులతో కలిసి జగ్గంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నికల జరుగుతున్న మండల కేంద్రాలను సందర్శన లో భాగంగా జగ్గంపేట పోలింగ్ కేంద్రాలను సందర్శించి నాయకులకు దిశానిర్దేశం చేశారు. పోలింగ్ సరళి పై ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకుని, ఓటింగ్ శాతంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధిక శాతం ఓటింగ్ జరిగేలా చూడాలని పార్టీ శ్రేణులకు సూచనలు ఇచ్చారు. ఉదయం నుంచి టిడిపి శ్రేణులను అప్రమత్తం చేసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపు



సునాయాసంగా దక్కేలా సూచనలు, సలహాలు, ఇచ్చారు. ఎన్నికల నియమావళిని గౌరవిస్తూ, ఎన్నికల సంఘం వారికి, పోలీసులకు సహకరించాలని శ్రేణులకు సూచనలు చేశారు. పట్టబద్రులు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని నెహ్రూ, నవీన్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, బుర్రి సత్తిబాబు, రేఖ బుల్లి రాజు, వేములకొండ జోగారావు,ముసిరెడ్డి బు నాగేశ్వరరావు, పీలా మహేష్ మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు నకిరెడ్డి సూర్యవతి అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కిర్లంపూడి లో ఎమ్మెల్సీ ఎన్నికల శిబిరాన్ని సందర్శించిన తుమ్మలపల్లి రమేష్

### జనసేన తెలుగుదేశం శ్రేణులతో కలిసి జగ్గంపేట నియోజకవర్గం వ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్న మండల కేంద్రాలను సందర్శన

ప్రజాభూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ తుమ్మలపల్లి రమేష్ ఈరోజు జరుగుతున్న ఉభయగోదావరి జిల్లాల పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖరం గెలుపు కోసం ఎన్డీఏ శ్రేణులతో సమన్వయంతో, సమిష్టిగా ముందుకెళుతూ ఎన్నికల జరుగుతున్న కిర్లంపూడి మండల కేంద్రాలను జనసేన తెలుగుదేశం నాయకులు తో కలిసి సందర్శించి, పోలింగ్ శాతాన్ని పరిశీలించి పోలింగ్ జరుగుతున్న తీరును ఎన్నికల అధికారిని అడిగి తెలుసుకున్నారు, అలానే అధిక శాతం ఓటింగ్ జరిగేలా ప్రతి గ్రామం నుండి పట్టభద్రులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి అని కోరారు. అలాగే ఈ సందర్భంగా ఫిజికల్లీ ఛాలెంజెడ్ పర్సన్స్ ని తుమ్మలపల్లి రమేష్ ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు ఉన్నారు

## ప్రజా సేవా కార్యక్రమాలతో చాల సంతృప్తి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




పేదలకు చేసే సేవా కార్యక్రమాలతో ఎనలేని సంతృప్తి లభిస్తుందని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు అన్నారు. సిఎస్ఆర్ కమిటీ చైర్మన్ (హర్యానా) యోగేందర్ సింగ్ భాటి జన్మదినం సందర్భంగా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు,కడప జిల్లా కమ్మ అధ్యక్షులు దొడ్డపనేని శేషాద్రి నాయుడు, స్వామి చేతుల మీదుగా పేదలకు అన్న ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజీలో 1007వ రోజు భోజన వసతి కల్పించారు. కడప జిల్లా కమ్మ అధ్యక్షులు సోదరులు దొడ్డపనేని చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ మిత్రుడు యోగేంద్ర సింగ్ భాటి మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షిం చారు. సుబ్బు చేస్తున్న సేవా కార్యక్రమాల్లో ఆయన జన్మదిన వేడుకలు జరగడం సంతోషం కలిగించిందన్నారు. సుబ్బు మాట్లాడుతూ సిఎస్ఆర్ కమిటీ చైర్మన్ హర్యానా యోగేంద్ర సింగ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండపాక నాగబాబు అన్నపూర్ణ ఫిరోజ్ సలీం ఫౌండేషన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కోనసీమ జిల్లాను టూరిజం జిల్లాగా అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే ఆనందరావు





ప్రజాభూమి అమలాపురం

అంబేద్కర్ కోనసీమజిల్లానుటూరిజం జిల్లాగా అభివృద్ధి చేస్తానని అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు అన్నారు. గొల్లవిల్లి జడ్ పి హైస్కూల్ ఆవరణలో శివరాత్రి సంద ర్భంగా అరిగెల రంగయ్య వాలీబాల్ అసోషి యేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ వాలీబాల్ టోర్న మెంట్స్‌ను ఆయన ప్రారంభించారు. మెన్స్ వాలీబాల్ టోర్నమెంట్స్ ఫ్లడ్ లైట్లు సహాయంతో డే అండ్ నైట్ జరుగుతాయి. వివిధ రాష్ట్రాల నుండి క్రీడాకారులు విచ్చేసారు. ఆసోషియేషన్ అధ్య క్షులు దేశం శెట్టి లక్ష్మి నారాయణ స్వాగత ఏర్పట్లు చేసారు. బుధవారం రాత్రి కేరళ, తమిళ నాడు జట్ల మద్య మేచ్ నిర్వహించారు. టిడిపి నాయకులు రెడ్డి సుబ్రహ్మణ్యం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మెట్ల రమణ బాబు అల్లడి స్వామినాయుడు అరిగెల నానాజీ గుత్తాల సుబాష్ చంద్రబోస్ అధికార జయలక్ష్మి తదితరులు తిలకించారు.

## ప్రశాంతంగా పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలు

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 95 పోలింగ్ కేంద్రాలు ఉండగా 64471 మంది ఓటర్లు ఉన్నారు. ప్రతీ ఓటరు ని వదలకుండా పోటీలో వున్న వారు మొదటి ఓటు వేయాలని అభ్యర్ధించారు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనంద రావు 95వ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసారు. అమలాపురంలో ఎమ్మెల్సీ లు కుడుపూడి సూర్య నారాయణ రావు బొమ్మి ఇజ్రాయెల్ అమలాపురంలో ఓటు వేసారు. మహిళా పట్టభద్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలీసులు ఎక్కడా అల్లర్లు జరగ కుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పట్లు చేపట్టారు.

## పల్ల వెంకన్న నర్సరీని మెచ్చిన ఇన్కమ్ టాక్స్ డైరెక్టర్ జనరల్...





ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

నర్సరీ రంగంలో ఖ్యాతి గడించినతూర్పుగోదావరి జిల్లా కడియం ఉద్యానవనాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని ఇన్కమ్ టాక్స్ డైరెక్టర్ జనరల్ రాజేంద్ర కుమార్ పేర్కొన్నారు. గురువారం పల్ల వెంకన్న నర్సరీ సందర్శించిన ఐటి డైరెక్టర్ జనరల్ ఆఫ్ కమిషనర్ రాజేంద్ర కుమార్, ఐటి ఉన్నతాధికారుల బృందం నర్సరీ మొక్కలను చూసి మంత్ర ముగ్ధులయ్యారు. వారికి నర్సరీ యాజమాన్యం పల్ల సత్యనారాయణమూర్తి, వెంకటేష్, వినయ్ లు పూల మొక్కల తో స్వాగతించారు. కడియం ప్రాంతం గురించి చాలా గొప్పగా విన్నానని అందుకే నర్సరీల సందర్శనకు ప్రత్యేకంగా వచ్చినట్లు ఆయన తెలిపారు.దేశ విదేశీ జాతి మొక్కలు వేల రకాలు ఒకేచోట నిక్షిప్తమై కనిపించే ఏకైక ప్రదేశంగా కడియం ప్రాంతాన్ని పేర్కొనవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు.. సుమారు రెండు గంటల పాటు మొక్కలను తిలకించిన ఆయన పల్ల వెంకన్న నర్సరీకి ప్రత్యేకంగా కితాబ్ ఇచ్చారు. ఆయన వెంట ఐటి సెంట్రల్ ప్రిన్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్, అడిషనల్ కమిషనర్ సవీష్ వర్మ, కేంద్ర ఇన్కమ్ టాక్స్ అధికారులు కళ్యాణ్ చక్రవర్తి ఎల్ రాజశేఖర్ తదితర ఉన్నతాధికారులు ఉన్నారు.

## రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగ పాలన నడుస్తోంది...

**పరిపాలన గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం...**

**హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైంది...**

**డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే అక్రమ అరెస్టులు..**

**పోసాని కృష్ణ మురళి అక్రమ అరెస్టును ఖండించిన జక్కంపూడి రాజా...**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



గడిచిన తొమ్మిది నెలల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార కూటమి ప్రభుత్వం ఏదోరకంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే కార్యక్రమాలు చేస్తోందని వైయస్ఆర్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నాడు పోసాని కృష్ణమురళి అక్రమ అరెస్టుపై మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా స్పందించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు మీద అక్రమ కేసులు బనాయించడంతో పాటు అర్ధరాత్రి పూట ఇళ్లకు వెళ్లి మహిళలను స్వెతం బెదిరిస్తున్నారని మండిపడ్డారు.ఆరోగ్యం బాగాలేదని చెప్పినా అవేవీ లెక్కచేయకుండా అధికారం ఉంది కదా ఏం చేసినా చెల్లుతుందన్న ధోరణిలో వైయస్ఆర్‌సీపీ తరపున గొంతు కలిపిన ప్రతి ఒక్కరినీ ఇబ్బంది పెడుతున్నారని ఆక్షేపించారు. గడిచిన నెల రోజుల్లో వల్లభనేని వంశీ,పోసాని కృష్ణ మురళీల అరెస్టుల ద్వారా కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడు తోందని తెలిపారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేటికి కూడా కూటమి ప్రభుత్వం నెరవేర్చలేకపోయిందని, తల్లికి వందనం గాలికి వదిలేసిందని,సూపర్ సిక్స్ ను పూర్తిగా అటకెక్కించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వంలో పరిపాలన అనేదే లేదని రైతు భరోసా దేవుడికెరుక అన్నట్టు తయారైందన్నారు ఈ వైఫల్యాల నుంచి డైవర్షన్ కోసం నిత్యం ఏదో ఒక అంశాన్ని వెతుక్కుని దానిమీద ఓ రెండు వారాల పాటు నడిపించడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. కొత్త బడ్జెట్ ను ప్రవేశపెడుతున్న తరుణంలో అది ప్రజారంజకంగా లేదు కాబట్టి,ఎన్నికల్లో ఇచ్చి వాగ్ధానాలకు అద్దం పట్టేటట్టు బడ్జెట్ కనిపించదు కాబట్టే డైవర్షన్ కు పాల్పుడుతున్నారని ఆగ్రహించారు. కూటమి ప్రభుత్వం తెరలేపిన ఈ కొత్త సంస్కృతి,సాంప్రదాయంతో రేపు మళ్లీ మీరు అదే బోనులో నిలబడాల్సి ఉంటుదన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ప్రభుత్వం చేసే ప్రతి అరాచకాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారన్నారు. ప్రభుత్వం మీద ప్రజల్లో ఇంత తీవ్రమైన స్థాయి లో వ్యతిరేకత ఎప్పుడూ చూడలేదన్నారు. గద్దెనెక్కించిన ప్రజలే ప్రభుత్వాన్ని గద్దె దించే కార్యక్రమం చేస్తారని.. ప్రజలు తిరుగుబాటుకి సిద్ధంగా ఉన్నారని తేల్చి చెప్పారు.

# ప్రశాతంగా ముగిసిన మండలి పోలింగ్ .కాజులూరులో 63.16 శాతం నమోదు.

## నాలుగు పోలింగ్ బూత్లో 1282 మంది ఓటుహక్కు వినియోగం.

ప్రజాభూమి,కాజులూరు.

ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఓటర్ల ఎన్నికకు సంబంధించి పోలింగ్ గురువారం కాజులూరు మండలంలో ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ సమయం ముగిసేసరికి ఇక్కడ ఏర్పాటు చేసిన నాలుగు పోలింగ్ బూతుల్లో 63. 16% ఓటింగ్ నమోదయిందని కాజులూరు తహసిల్దార్ జీ.ఆర్.ఠాగూర్ పేర్కొన్నారు.మండల పరిధిలో మొత్తం 2351 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా 1282 మంది తమతమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉదయం 11 గంటల సమయానికి కేవలం 19 శాతం శాతం ఓట్లు పోలింగ్ కాగా పోలింగ్ ముగిసిన సమయానికి 173 , పోలింగ్ బూత్లో 619 మంది ఓటర్లకు గాను, 392 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, అలాగే174 వ, బూత్లో 576 మంది ఓటర్లకు గాను 370 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు అదే విధంగా 175 ,వ బూత్లో 585 మంది ఓటర్లకు గాను 365 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అలాగే 176 వ భూత్లో 571 మంది ఓటర్లుకు గాను 358 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.దీంతో మొత్తం నాలుగు పోలింగ్ బూత్లో 63.16 శాతం ఫోలోంగ్ నమోదు అయ్యింది.అలాగే ఆయా బూతుల్లో 24 మంది సిబ్బందిలో పిఓ,ఓపిఓ ,మైక్రో అబ్జర్వర్లు, తమతమ విదులు నిర్వహించగా, గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ ఆధ్వర్యంలో ఈ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ పురస్కరించుకుని బందోబస్తు నిర్వహించారు, పోలింగ్ జరిగా ప్రదేశాల్లో 189/2 ప్రకారం ఆయాచోట్ల నిబంధనలు పాటించాలని హెచ్చరించారు . దీంతో ఉదయం పోలింగ్ ప్రారంభం నుంచి ముగిసేవరకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని కాజులూరు తహసీల్దార్ ఠాగూర్ ఈసందర్భంగా పేర్కొన్నారు.





# రామచంద్రపురంలో ప్రశాతంగా ముగిసిన మండలి పోరు.

## 5392 మంది ఓటర్లు 68 శాతం పోలింగ్ నమోదు.

ప్రజాభూమి, రామచంద్రపురం.

ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఓటర్ల ఎన్నికకు సంబంధించి పోలింగ్ గురువారం రామచంద్రపురం పట్టణంలో ఏర్పాటు చేసిన ఏడు పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ సమయం ముగిసేసరికి ఇక్కడ ఏర్పాటు చేసిన ఏడు పోలింగ్ బూతుల్లో 68 శాతం ఓటింగ్ నమోదయిందని రామచంద్రపురం ఆర్డిఓ దేవరకొండ అఖిల పేర్కొన్నారు. రామచంద్రపురం మండలం, రామచంద్రపురం టౌన్ పరిదిలో 5392 మంది ఓటర్లు ఉన్నారు.గురువారం పోలింగ్ సమయం. ముగిసేసరికి 166 వ ,భూత్లో 618 ఓటర్లుకు 431 మంది తమతమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.167 భూత్లో , 837 మంది ఓటర్లు ఉండగా 588 మంది ఓటర్లు తమతమ ఓటు హక్కు వినియోగించుకున్నారు అలాగే168 పోలింగ్ బూత్లో 795,మంది ఓటర్లకు గాను, 551మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, అలాగే 169 వ, బూత్లో 677 మంది ఓటర్లకు గాను 464 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు అదే విధంగా 170 ,వ బూత్లో 828 మంది ఓటర్లకు గాను 555 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అలాగే 171 వ ,భూత్లో 909 మంది ఓటర్లుకు గాను 578 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే 172 వి,భూత్లో 728మందిఓటర్లుకుగాను 500 మంది ఓటర్లు తమతమ ఓటు హక్కు వినియోగించుకున్నారు దీంతో మొత్తం 7 పోలింగ్ బూత్లో 68 శాతం ఫోలోంగ్ నమోదు అయ్యింది.అలాగే ఆయా బూతుల్లో 24 మంది సిబ్బందిలో పిఓ,ఓపిఓ ,మైక్రో అబ్జర్వర్లు, తమతమవిదులు నిర్వహించగా, రామచంద్రపురం డిఎస్పి రఘువీర్ ఆధ్వర్యంలో ఈ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ పురస్కరించుకుని ద్రాక్షారామం, రామచంద్రపురం పోలీసుస్టేషన్ల పరిదిలో ఎస్సైలు , ఎం.లక్ష్మణ్, నాగేశ్వరరావు,లు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు, పోలింగ్ జరిగా ప్రదేశాల్లో189/2 ప్రకారం ఆయాచోట్ల నిబంధనలు పాటించాలని హెచ్చరించారు . దీంతో ఉదయం పోలింగ్ ప్రారంభం నుంచి ముగిసేవరకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది పోలింగ్ సరళిని రామచంద్రపురం ఆర్డిఓ దేవరకొండ అఖిల అయాచోట్ల పరిశీలించారు. ఈసందర్భంగా రామచంద్రపురం డిఎస్పీ రఘువీర్ పర్యవేక్షణలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.









# డైవర్షన్ రాజకీయాల్లో భాగంగానే 'పోసాని' అరెస్ట్

**- బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వ వైఫల్యాలపై దృష్టి మళ్ళించే యత్నం**

**: మాజీ మంత్రి శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ఆగ్రహం**

ప్రజాభూమి ప్రతినిధి,రాజమహేంద్రవరం:

ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్ళించడానికి ప్రతిసారీ అమలు చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే సినీ ప్రముఖుడు పోసాని కృష్ణమురలిని అరెస్ట్ చేశారని వైయస్ఆర్ సీపీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మండిపడ్డారు. రాజమహేంద్రవరం రూరల్ పార్టీ కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడుతూ బడ్జెట్ సమావేశాల సందర్బంగా గవర్నర్ తో చెప్పించిన అబద్దాలు, ప్రధాన ప్రతిపక్ష గుర్తింపు వైయస్ఆర్సీపీ ప్రశ్నలకు సమాధానం చెప్పలేని స్థితి నుంచి బయటపడేందుకు తాజాగా పోసాని కృష్ణమురళి అరెస్ట్ ను తెరమీదికి తీసుకువచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పోలీస్ యంత్రాంగాన్ని రాజకీయ వేధింపులకు వినియోగించుకుంటున్నారని ధ్వజమెత్తారు. సినీ ప్రముఖుడు పోసాని కృష్ణమురళిని నిన్న ఆఘమేఘాల మీద హైదరాబాద్ కు పోలీసులను పంపి అరెస్ట్ చేశారు. కానీ ఎఫ్ఐఆర్ లో మాత్రం ఈ రోజు తేదీ వేసి కవర్ చేసుకునే ప్రయత్నం చేశారు. సోషల్ మీడియా యాక్టివిస్ట్ లపై బీఎన్ఎస్ 111 సెక్షన్ ను ఇష్టం వచ్చినట్లు ప్రయోగించకూడదని న్యాయస్థానాలు మొట్టికాయలు వేస్తున్నా ఈ ప్రభుత్వానికి చలనం లేదు. కావాలనే సోషల్ మీడియా యాక్టివిస్ట్ లపై ఒకటి కంటే ఎక్కువ కేసులు పెట్టి, అనేక పోలీస్ స్టేషన్ల చుట్టూ రోజుల తరబడి తిప్పి వేధిస్తున్నారు. ఈ రాష్ట్రంల మహిళలు, చిన్నారులపై నిత్యం అఘాయిత్యాలు జరుగుతుంటే, శాంతిభద్రతలు లేకుండా పోతుంటే దానిని నియంత్రించేందుకు పోలీస్ యంత్రాంగాన్ని వినియోగించకుండా, రాజకీయ వేధింపులు, కక్షసాధింపులకు వాడుతున్నారని చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ధ్వజమెత్తారు.

– పోసాని కృష్ణ మురళిపై ప్రభుత్వ కక్షసాధింపు దారుణం : జూపూడి ప్రభాకర్ రావు

కూటమి ప్రభుత్వ కక్షసాధింపుల్లో భాగంగానే సినీ ప్రముఖుడు పోసాని కృష్ణమురళి అరెస్ట్ జరిగిందని వైయస్ఆర్ సీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్ రావు మండిపడ్డారు. ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడుతూ పోసానిపై బీఎన్ఎస్ 111 సెక్షన్ కింద కేసు నమోదు చేయడం దుర్మార్గమని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలపైనా వేధింపులకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న సోషల్ మీడియా యాక్టివిస్ట్ లపై నిరంకుశంగా వ్యవహరిస్తోందని అన్నారు. చట్టాలను ఉల్లంఘిస్తూ అధికార దుర్వినియోగంకు పాల్పడే పోలీస్ అధికారులు రానున్న రోజుల్లో న్యాయ వ్యవస్థకు సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన లేదని, చంద్రబాబు నిరంకుశ పాలనే సాగుతోందని ధ్వజమెత్తారు. రాజకీయాల నుంచి దూరంగా ఉంటాను అని గతంలోనే పోసాని కృష్ణమురళి ప్రకటించినా కూడా ఈ ప్రభుత్వం ఆయనను వెంటాడుతోందని, ప్రజలు దీనిని గమనిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను వైయస్ఆర్ సీపీ ఎండగడుతుండటంతో జీర్ణించుకోలేక ఇటువంటి దుర్మార్గాలకు తెగబడుతున్నారని అన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న యర్రా వేణుగోపాల రాయుడు

**పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని పిలుపు**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో భాగంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణుగోపాల రాయుడు తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. గురువారం స్థానిక వి ఎల్ పురం శ్యామలాంబ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో 69వ నెంబర్ పోలింగ్ స్టేషన్లో ఆయన ఓటు వేశారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ఖచ్చితంగా ఎన్నికల్లో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమర్థవంతమైన నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం వేగంగా ప్రజలకు అందించేందుకు కృషి జరుగుతుందన్నారు. ఈ శాసనమండలి ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించడం ద్వారా శాసనమండలిలో నిరుద్యోగులు, పట్టభద్రుల సమస్యలను ప్రస్తావించి, ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించేందుకు అవకాశం దక్కుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పరిశ్రమలు తేవడానికి విశేష కృషి జరుగుతుందని వాటి ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వానికి వీలుంటుందని యర్రా వేణు అన్నారు. గత ప్రభుత్వం నాశనం చేసిన అన్ని వ్యవస్థలను చక్కదిద్ది పారదర్శక పాలన అందించేందుకు చేస్తున్న కృషికి పట్టభద్రులందరూ మద్దతుగా నిలవాలని కోరారు.

## కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో"ప్రపంచ అనోస్మియా దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




స్థానిక నాగమల్లి తోట జంక్షన్ వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాల లో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన "ప్రపంచ అనోస్మియా" అవగాహన దినోత్సవం సందర్భంగా చెవి ముక్కు గొంతు వ్యాధుల వైద్య నిపుణులు డా లక్షణ్ ప్రసాద్ చే అనోస్మాయా పైన అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"అనోస్మియా అనేది వాసన చూసే శక్తి కోల్పోవడం అని, ఈ వైద్య పరిస్థితి గురించి అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 27న జరుపుకుంటామని అన్నారు.వైరల్ ఇన్ఫెక్షన్లు, తల గాయాలు, ముక్కులో పాలిప్స్, కొన్ని మందులు లేదా నాడీ సంబంధిత రుగ్మతలు వంటి వివిధ కారణాల వల్ల ఇది సంభవించవచ్చని,గ్యాస్ లీకేజీలు లేదా పొగ వంటి వాసనలను గుర్తించే సామర్థ్యం దెబ్బతినే అవకాశం ఉన్నందున అనోస్మియా ఒక రకంగా భద్రతా సమస్య కావచ్చని. అందువల్ల అకస్మాత్తుగా వాసన కోల్పోవడం లేదా వాసన గ్రహించే శక్తి గణనీయంగా తగ్గినట్లయితే వైద్య సహాయం తీసుకోవడం చాలా ముఖ్యం అని తెలిపారు.అనోస్మియా అనేది నాసికా పాలిప్స్ లేదా సైనసిటిస్ వంటి అంతర్లీన వైద్య పరిస్థితి వల్ల సంభవిస్తే, అంతర్లీన పరిస్థితికి చికిత్స చేయడం వల్ల వాసనను గ్రహించే శక్తిని తిరిగి పొందవచ్చని,అనోస్మియాకు కారణమయ్యే ముక్కు లేదా సైనస్‌లలో నిర్మాణ సమస్యలను సరిచేయడానికి శస్త్రచికిత్స అవసరం కావచ్చని అన్నారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ" వాసన చూసే సామర్థ్యం మన రుచిచూసే సామర్థ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుందని వాసన చూడకుండా, మన రుచి మొగ్గలుకొన్ని రుచులను మాత్రమే గుర్తించగలవని మరియు ఇది జీవన నాణ్యతను ప్రభావితం చేస్తుందని అన్నారు. ఎప్పుడైనా వాసన కోల్పోయినట్టు అనిపిస్తే తక్షణమే వైద్య సహాయం తీసూకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు, డా శ్రీవల్లి ,డా నాగేంద్ర, డా సిరాజ్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాభూమి


## నీటి సరఫరాలో అంతరాయం



ప్రజాభూమి, పులివెందుల

నక్కలపల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద పైప్ లైన్ లీకేజ్ మరమ్మత్తు పనులు కారణముగా పట్టణం లో కొన్ని ప్రాంతాలలో నేడు నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ రాముడు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారము భాకరాపురం,నగరి గుట్ట ప్రాంతంలోని మంగళ కాలనీ,ఎస్సీ కాలనీ, క్రిస్టియన్ లైన్,నగరిగుట్ట,సీయోను పురం ప్రాంతంలోని అహోబిలాపురం,శ్రీనివాస థియేటర్ వెనుక భాగమున నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. అత్యవసరమున్న చోట ట్యాంకులతో నీటిని సరఫరా చేస్తామని ఆయన తెలిపారు.

## అభియంత్ టెక్ ఎక్స్ పో ప్రారంభం- పాల్గొన్న ఆర్జియూకేటీ వైస్ ఛాన్సలర్

ప్రజాభూమి, వేంపల్లె



అభియంత్ టెక్నికల్ ఎక్స్ పో-2025 ని ఆర్జియూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.విజయ కుమార్ ప్రారంభించారు. గురువారం ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో విధ్యార్థులు పలు రకాల టెక్నికల్ ఎక్స్ బిట్స్ లను సాక్ భవనంలో ఏర్పాటు చేశారు. విధ్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను వైస్ ఛాన్సలర్ తో పాటు ఆర్కేవ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ లు సందర్శించారు. అనంతరం వీటి ఉపయోగాలపై అధ్యాయనం చేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విధ్యార్థుల్లోని సృజనాత్మకత బయట పడుతుందని, భవిష్యత్తులో కొత్త ఆవిష్కరణలకు బీజం పడుతుందని వైస్ ఛాన్సలర్ అన్నారు.

## వరి, రాగుల వకుళ పిపి ఆర్-1096 చిరు రకాల విత్తనాల సంచులను పరిశీలించిన వ్యవసాయ పరిశోదకులు డాక్టర్ అంకయ్య

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని సోమిరెడ్డి పల్లె పంచాయతీలో రైతు విజయ భాస్కర్ ఊటుకూరు పరిశోధన స్థానం నుండి రాగులు పంటకు సంబంధించిన పి పి ఆర్-1096 మరియు వకుళ రకాల చిరు సంచుల విత్తనాలను పండించడం జరిగినది. రెండు రకాల ప్లాట్లను ఈ రోజున వ్యవసాయ పరిశోదకులు డాక్టర్ అంకయ్య సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. అలాగే డ్రం సీడర్ సహాయంతో విత్తిన వరి పంటను పరిశీలించారు. ఎరువుల వాడకం మరియు జింకు లోపా నివారణ కొరకు జింకు సల్ఫేట్ కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు సాయికుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

## శ్రీ ఈశ్వరి దేవి ఆలయంలో పార్వతి పరమేశ్వరుల కళ్యాణం

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం





భూలోక మాత జగ్గజనని శక్తి స్వరూపిణి జగన్మాత శ్రీ ఈశ్వరి మహాదేవి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శివరాత్రి మహోత్సవ కార్యక్రమములు మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర శివకుమార్ స్వామి వారి ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాత సేవ మొదలు విఘ్నేశ్వర పూజ, కంకణ ధరణం, మండపారాధన, ధ్వజారోహణం, నూతన కళ్యాణ విగ్రహమూర్తుల మంగళ స్నానం, ఆవాహిక సర్వదేవత సోడా శోపచార ప్రత్యేక పూజ కార్యక్రమాలు, మరియు శాంతి హెమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోరీత్సవం అత్యంత వైభవంగా మఠాధిపతులు శ్రీ వీర శివకుమార్ స్వాముల వారి దంపతుల చేతుల మీదుగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాదం ఏర్పాటు గావించారు..అనంతరం శివ రాత్రి జాగరనతో ఆలయ ప్రాంగణం నిండిపోయింది.

## దేవస్థానానికి వంద స్టీలు ప్లేట్ల వితరణ

ప్రజాభూమి, పులివెందుల



స్వయంభు శ్రీ కోన గవేశ్వర స్వామి దేవస్థానానికి పులివెందుల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేలూరు శ్రీనివాస్ రెడ్డి 100 భోజనంప్లేట్లు వితర ణగా దేవస్థాన చైర్మన్ ఓబుల్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్వయంభు కోన గమేశ్వరస్వామి క్షేత్రం ఎంతో పురాతనమైనదని గతంలో ఆలయంలోకి వెళ్లాలం టే చాలా ఇబ్బందిగా ఉండేదని ఇప్పుడు ఈ ఆల యాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారన్నారు. కోన గమేశ్వరస్వామి చాలా మహిమగల దేవుడు అన్నారు. ఆ గుహలోనే పక్కనే అక్కదేవతల స్వాములు కూడా ఉన్నారన్నారు. ఇక్కడ ఎంతో ప్రశాంతంగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం పుణ్యక్షేత్రంతో పాటు, పర్యాటక క్షేత్రంగా అయ్యే అవకాశం ఉందన్నారు.

## దేశం గర్వించదగ్గ నేత చంద్రశేఖర్ ఆజాద్


ప్రజాభూమి, ప్రొద్దుటూరు



దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి ప్రణాలోదిన గొప్ప దేశభక్తుడు చంద్రశేఖర్ ఆజాద్ అని ఆయన స్ఫూర్తితో కడప ఉక్కు కోసం పోరాడదామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎద్దు రాహుల్, డివైఎఫ్ఐ ప్రొద్దుటూరు పట్టణ కార్యదర్శి విశ్వనాథ్ తెలిపారు. గురువారం చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతిని పురస్కరించుకొని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో స్థానిక కార్యాలయం నందు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ దేశం గర్వించదగ్గ నేత ఆజాద్ అన్నారు. ఆయన పూర్తి పేరు చంద్రశేఖర్ సీతారాం తివారి అని ఆయన స్వాతంత్ర పోరాటంలో దేశ స్వాతంత్రం కోసం తన పేరులోనే ఆజాద్ అని చేర్చుకొని చంద్రశేఖర్ ఆజాద్ గా పిలువబడుతూ వచ్చాడన్నారు. చివరి అంకంలో బ్రిటిష్ సామ్రాజ్యం సైనికులు చుట్టుముట్టి ఆజాద్ ను అంతమొందించాలని బుల్లెట్ల వర్షం కురిపిస్తున్న నా చావు నా చేతుల్లో ఉంది శత్రువుల చేతిలో కాదని తుపాకీతో కాల్చుకొని వీర మరణం పొందాడన్నారు. అటువంటి గొప్ప దేశ భక్తుడిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాల్సిన అవసరం వుందన్నారు. ఆజాద్ పోరాట స్ఫూర్తితో కడప ఉక్కు కోసం పోరాడదామన్నారు. కడప ఉక్కు మన హక్కు అని అది ఎవరి భిక్ష కాదన్నారు. కరువు, వలసలు నివారణ ఏకైక మార్గం కడప ఉక్కు పరిశ్రమ నే అన్నారు. ఇక్కడ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించక యువత తల్లిదండ్రులకు భారం కలేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారన్నారు. రాబోవు రోజులలో కడప ఉక్కు కోసం పోరాటాలు సాగిస్తామని అందులో యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అజయ్,సీఐటీయూ కార్యదర్శి రాఘవ, డివైఎఫ్ఐ సభ్యులు శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## సాయినాధునికి ప్రత్యేక పూజలు:అన్నదాన కార్యక్రమం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపం లో కొలువై ఉన్న మొట్టమొదటి షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం, సహస్రనామార్చన, ప్రత్యేక అలంకరణ, మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధి గాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగు తుందని, స్వామివారిపై ఎంతో నమ్మకము తో ఆలయానికి వచ్చి భక్తులు తమ ముక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియ జేశారు. అనంతరం భక్తులకు అన్నదా న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సమరం సలహాలు ఇచ్చేది టిడిపి నాయకుడు మానుకోవాలి

### ప్రజల బాగోగుల కోసం ప్రతిపక్ష హెూదా అడిగేది వైకాపా నాయకులు

ప్రజాభూమి, పులివెందుల





టిడిపి నాయకులు డాక్టర్ సమరం సలహాలు ఇచ్చేది మానుకోవాలని, ప్రజల బాగోగు కోసం అసెంబ్లీలో జగన్మోహన్ రెడ్డి కి ప్రతిపక్ష హెూదా ఇవ్వాలని, జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హెూదా ఇస్తే మీ ఆటలు సాగనివ్వరని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెర వేర్చాలని కౌన్సిలర్ ఖాదర్బాషా, సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడు జహీర్ అహ్మద్ లు అన్నారు. గురువారం వైయస్ మనోహర్ రెడ్డి నివాస ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఢిల్లీలో అమ్ ఆద్మీ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు బిజెపి పార్టీకి మూడు సీట్లు వస్తే బిజెపికి ప్రతిపక్ష హెూదా ఇవ్వ లేదా అని వారు గుర్తు చేశారు. ఇప్పుడు కూడా బిజెపి కూటమి ప్రభుత్వంలో ఉంది కదా జగన్మో హన్ రెడ్డికి ప్రతిపక్ష హెూదా ఎందుకు ఇవ్వలేదని ఎందుకు ఇవ్వ కూడదని వారు ప్రశ్నించారు. మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి మీ ఊరిలో నువ్వు వార్డు కౌన్సిలర్ కూడా గెలవలేని నీకు వైయస్ జగన్మోహన్ రెడ్డిని విమ ర్శించే నైతిక విలువలు లేవన్నారు.గురిగింజ నలుపు ఎరగనట్టు నువ్వు వైయస్ కుటుంబం గురించి మాట్లాడేవా డివా అని వారు అన్నారు. రాజకీయాల గురించి మాట్లాడకుండా పెళ్లిళ్ల సంసారాల గురించి మాట్లాడడానికి నువ్వు ఏమన్నా డాక్టర్ సమరమా అని వారు ప్రశ్నించారు. ఏదైనా మాట్లాడేటప్పుడు నిజా నిజాలు తెలుసుకొని మాట్లా డాలన్నారు. జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హెూదా ఇస్తే మీ బండారం బయట పడుతుందని మీరు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఎక్కడ ఎండగడతాడని భయ పడి ప్రతిపక్ష హెూదా ఇవ్వకుండా మీరు వెనుకడుగు వేస్తున్నారు. ఇప్పటికే మీరు ఇచ్చిన పథకాలు ప్రజలకు అందకపోవడంతో వ్యవస్థనే స్పందించి పోయా యని,ప్రజల కూటమి ప్రభుత్వం పై తీవ్ర అసహనంతో ఉన్నారన్నారు. ప్రజలు ఎక్కడికక్కడ చొక్కా పట్టుకుని నిలదీసే రోజులు ఆసన్నమవుతున్నాయి అన్నారు.

## ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ నీ అభినందించిన విశ్వబ్రాహ్మణుల రాష్ట్ర అధ్యక్షుడు

### అభివృధి బాటలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం

ప్రజా భూమి:బ్రహ్మంగారిమఠం





భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞానం రచించిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో దేవదాయ శాఖ ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి పనులను విశ్వబ్రాహ్మణుల రాష్ట్ర అధ్యక్షుడు లిరామస్వామిలిపర్యవేక్షించారు. వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ , పూర్వపు మఠాధిపతి కుమారులు శ్రీ వెంకటాద్రి స్వామి తో కలిసి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు . అభివృద్ధి పనులను చూసి ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ అభినందించారు . సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠానికి చుట్టూ నిర్మించిన ప్రహరీ గోడను, నూతనంగా నిర్మించిన కళ్యాణకట్టను, భక్తుల సౌకర్యార్థం దృష్టిలో ఉంచుకొని కేవలం 50 రూపాయలతో డార్మెన్స్ , శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్నం దుకు భక్తులకు అనుగుణంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణమండపం ను శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి పార్కు , క్యూలైన్ అన్నదాన ప్రసాదశాల, ఆలయ పరిసర ప్రాంతాలలో పోలేరమ్మ గుడి వద్ద ఐమాస్ లైట్లు ను ఆలయ ప్రాంగణంలోఫ్లోరింగ్, శ్రీ కనుమ పోలేరమ్మ గుడి లను అక్కడ ప్రహరీ గోడ, నీళ్లట్యాంకు, షాపింగ్ కాంప్లెక్స్, గుడి వద్ద ఆర్చి, పోలేరమ్మ గుడి ఇరువైపులా రేకుల షెడ్డు, గెస్ట్ హౌస్, ఫ్లోరింగ్, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వెనుక భాగాన ఉన్న మురికి కాలువను పరిశీలించారు. గతంలో కన్నా ఇప్పుడు చాలా అభివృద్ధి పనులు జరిగాయని అలాగే దేవస్థానం గతంలో కన్నా ఇప్పుడు ఇంకా ఆదాయం పెంచారని ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీని అభినందించారు. దేవస్థానం అభివృద్ధి పనులకు నా వంతు సహాయం చేస్తానని ఆయన అన్నారు . గతంలో షాపులు ముందుకు రావటం వలన ఇరుకు గా ఉండేదని, ఇప్పుడు వెడల్పుగా రథం వెళ్ళుటకు చాలా వీలుగా ఉందన్నారు. అలాగే దేవస్థానం సిబ్బందికి జీతాలు పెంచడం హర్షనేయమ న్నారు , దేవస్థానం ఆస్తుల వివరాలను (ప్రాపర్టీ ) 43 రిజిస్టర్ ప్రకారం చేయడం అభినందనీయమన్నారు. దేవస్థానం జగద్గురు శ్రీమద్వి విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామిని, శ్రీ మాత కనుమ పోలేరమ్మను దర్శించుకున్నారు. వీరికి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం యాజమాన్యం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అభివృద్ధి పనుల పైన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మరియు దేవస్థానం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఉన్నారు

## పురపాలక సంఘం నుండి గుత్తేదారులకు రావాల్సిన బకాయిలు త్వరిత గతిన అందజేయాలి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో చేసిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి గుత్తేదారులకు చెల్లించవలసిన బిల్లులు త్వరితగతిన అందజేయాలని గుత్తేదారులు కోరారు. గురువారం వారు ఈ విషయమై మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ కమిషనర్ ఛాంబరులో కమిషనర్ మల్లికార్జునను కలిసి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలో వివిధ వార్డులలో అభివృద్ధి పనులకు టెండర్లు పిలువగా తాము పనులను దక్కించుకుని సకాలంలో పనులను పూర్తిచేశామని, ఆ పనులకు సంబంధించి సంవత్సరం రోజులైనా సాధారణ నిధుల నుండి సుమారు 12 కోట్ల రూపాయలు మరియు స్పెషల్ గ్రాంట్ నుండి మార్కెట్ నిర్మాణమునకు సంబంధించిన పనులకు సుమారు 13 కోట్ల రూపాయలు వెరసి మొత్తము సుమారు 25 కోట్లు రావాల్సి వుందని వివరించారు. అందువలన తాము ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుచున్నామని తెలిపారు. ప్రస్తుతం పూర్తిచేసిన పనులకు, ఇంక చేసే పనులకు సంబంధించి సియ్యంయస్ నందు నమోదు చేసే పనులు, ప్రీ ఆడిట్ సకాలంలో పూర్తిచేయడంలేదని, మరియు సియఫ్యంయస్ నందు సీనియారిటీ ప్రకారము బిల్లులు నమోదుకావడం లేదని, ఈ జాప్యం వల్ల చాలా ఇబ్బందికరముగా వుందని వివరించారు. గుత్తేదారులకు రావలసిన డిపాజిట్లు చెల్లించే విషయంలో కూడ ఫైల్స్ కనబడుటలేదని జాప్యం చేస్తున్నారని, తాము అప్పులుచేసి పనులకు పెట్టుబడి పెట్టామని తెలిపారు. కావున త్వరగా బిల్లులు చెల్లించాలని కోరారు. లేని పక్షంలో తాము మూకుమ్మడిగా మున్సిపల్ ఆఫీసు ఎదుట ఆత్మహత్య చేసుకోవడానికి కూడా వెనుకాడమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తేదారులు శ్రీధర్ రెడ్డి, సుధాకృష్ణార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ గంగమ్మ తల్లి కరుణించమ్మా

### గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మండలం పరిధిలోని ఆర్.తుమ్మల పల్లె గ్రామ సమీపంలోని గంగమ్మ చింతల లో గురువారం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగమ్మ తల్లి తిరుణాల కావడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ గంగమ్మ తల్లి మమ్ములను కాపాడు తల్లి అని మొక్కులను చెల్లించుకున్నారు. తెల్లవారుజామునే పూజారులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి,అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరిం చారు. అమ్మవారిని దర్శించుకుని భక్తులు కాయ కర్పూరం సమర్పించారు. అనంతరం దేవాలయం వద్ద కోళ్లు, మేకలు బలి ఇచ్చి మొక్కులు తీర్చుకు న్నారు. చుట్టుపక్కల గ్రామాలకు పిలిస్తే పలికే తల్లి గంగమ్మ తల్లిని భక్తుల నమ్మకం,గంగమ్మ తిరుణాల సందర్భంగా ఆర్ తుమ్మలపల్లి గ్రామంలో నుండి సిరి బండి కట్టి , సిరి బండికి బలి పిల్లను కట్టి అక్కడి నుండి గంగమ్మ చింతల వరకు బ్యాండ్ వాయిద్యాల మధ్య ఊరేగింపుగా తీసుకువెళ్లడం ఆనవాయితీ. సిరి బండి వెంబడి వందల మంది భక్తులు వెళ్తూ ఉంటారు.

## బిటెక్, ఎంబిఏ ఫలితాలలో ఎస్సార్ఐటీ విద్యార్థులు ప్రతిభ

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



మండలంలోని లింగాపురం గ్రామంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో డిసెంబర్ 2024-జనవరి 25 లో ఫస్ట్ బి.టెక్ మరియు ఎం.బి.ఏ ఫస్ట్ సెమిస్టర్ వారికి నిర్వహించిన అటానమస్ ఫలితాలలో విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ ఫలితాలలో సి.ఎస్.ఈ నందు నవ్య శ్రీ 9.67, మహాలక్ష్మి మరియు నజియా 9.59, నూర్ అర్షియా 9.56 ఈ.సి.ఈ లో సబీనా 9.56,సురేంద్ర 9.27, ఉన్నతి మరియు సిరిచందన 9.12,ఏఐ%డ% ఎంల లో సునంద మరియు వినీత 8.83, వాణి 8.68, హుస్సేన్ బాషా 8.51 సివిల్ నందు శివ గౌరీ 7.91, జస్వంత్ రెడ్డి 7.66, చిత్రనాథ్ 7.23 ఈఈఈ నందు జగదీశ్ 6.92 మరియు ఎం.బి.ఏ నందు షమ్రిన్ మరియు పవిత్ర 9.00, సమద్ దస్తగిరి మరియు కరిష్మా 8.86, వరలక్ష్మి మరియు అభిలాష్ 8.71 శాతం మార్కులు సాధించి కళాశాల ప్రథమ ద్వితీయ మరియు తృతీయ స్థానాలను దక్కించుకున్నారని వివరించారు. ఈ సందర్భంగా పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థిని విద్యార్థులను చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాడెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.వెంకటేశ్వర రెడ్డి,హెచ్.ఓ.డి లు, అధ్యాపకులు అభినందించారు.

## మంత్రి నారా లోకేష్ ను కలిసిన దేవస్థాన మాజీ చైర్మన్ జయచంద్రా రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్ర ఐటీశాఖ, విద్యాశాఖ ల మంత్రి నారా లోకేష్ ను గురువారం విజయవాడ లోని యన్టీఆర్ భవన్ లో వేంపల్లె పట్టణానికి చెందిన శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర దేవస్థాన మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పులివెందుల నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వేంపల్లె మండల అభివృద్ధి కి కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. స్పందించిన నారా లోకేష్ పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి కి పెద్ద పీట వేయనున్నట్లు తెలిపారని శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర దేవస్థాన మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రారెడ్డి తెలిపారు. అనంతరం యన్టీఆర్ భవన్ లో రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ని కలిశారు. పులివెందుల నియోజకవర్గం అభివృద్ధి పై ఎమ్మెల్సీ తో చర్చించినట్లు సింగారెడ్డి జయచంద్రారెడ్డి తెలిపారు. మంత్రి నారా లోకేష్ ను, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ని కలిసిన వారిలో సింగారెడ్డి సాయికృష్ణా రెడ్డి, జయశంకర్ రెడ్డి ఉన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందించిన శివరామ రాజు

ప్రజాభూమి, రాజంపేట




ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం రాజంపేట పట్టణం నందు గల ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ నందు బండ్ల నాగరాజు, జగదీష్, మహేష్ ల ఆద్వర్యంలో రాజంపేట ప్రిమియర్ లీగ్ – ఆర్పీల్–2025 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ కు రెండవ బహుమతిని మరియు ప్రైజ్ మనీని రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు ప్రకటించగా గురువారం చివరి రోజు సందర్భంగా జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శివరామ రాజు గెలుపొందిన విజేతలకు బహుమతిని మరియు ప్రైజ్ మనీని అందించి క్రీడాకారులను అందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, జనసేన పార్టీ పట్టణ నాయకులు మావిళ్ల రవి, పలుకూరి శంకర్, నీటిసంఘం అధ్యక్షుడు నారదాసు రామచంద్ర, మౌల, రాజంపేట ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మసీదుల వద్ద పారిశుధ్య సమస్యలు రాకుండా చూడాలి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



మసీదుల వద్ద పారిశుధ్య సమస్యలు రాకుండా చూడాలని వైసీపీ మైనారిటీ నాయకులు నూరి, చాంద్ బాష కోరారు. గురువారం వారి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ మార్చి 2 వ తేదీ నుండి ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభం కానున్న దృష్ట్యా ముస్లిం ప్రజలు నివాసం ఉంటున్న ప్రాంతాల్లో మరియు మసీదులు ఉన్నా ప్రాంతాల్లో పర్యటించి వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు ఆ ప్రాంతంలో ప్రతి రోజూ శుభ్రంగా ఉంచాలని, మంచి నీరు ఉదయం 3 నుండి 6 వరకు ఇవ్వాలని, వీధిలైట్లు పరిశీలించి లేని, వెలగని చోట్ల కొత్తవి ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ హుస్సేన్, మహబూబ్ బాషా, జిలాన్, ఇమ్రాన్, గఫార్, జాఫర్, చౌసేన్, షకీల్, హబీబ్, రఫీక్, నాయబ్ రసూల్, అల్తాఫ్, రామారావు, బహదూర్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి - ఎంపీజే

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



రంజాన్ మాసంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ సభ్యులు కోరారు. గురువారం వారు ఈ విషయమై విద్యుత్ శాఖ అధికారులను కలిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణారెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి రెండవ తేదీ నుండి రంజాన్ మాసం ప్రారంభం కాబోతున్న సందర్భంగా మార్చి 31 వరకు ప్రొద్దుటూరు పట్టణం తో పాటు చుట్టుపక్కల గ్రామాలకు కూడా కరెంటు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను కలిసి వినతి పత్రం ఇస్తూ రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాసాలు ఉంటూ రాత్రిపూట మసీదులలో తరావి నమాజులు ఆచరిస్తూ ఎక్కువగా ఆరాధనలు చేస్తూ ఉంటారు, సెహరి,ఇఫ్తార్ సమయాలలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా నిరంతరం కరెంటు అందించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాష, కోశాధికారి ఇస్మాయిల్, సభ్యులు పాల్గొన్నారు.

## ప్రహరీ గోడ కూలి విద్యుత్ స్తంభం నేలకొరగడంతో గృహోపకరణాలు దగ్ధం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని సదాశివారెడ్డి హాస్పిటల్ పక్కన మున్సిపాలిటీ రికవరీ సెంటర్ కాంపౌండ్ వాల్ గురువారం అకస్మాత్తుగా కూలిపోయింది. అక్కడే ఉన్న విద్యుత్ స్తంభం నేల వాలింది. దీంతో చుట్టుపక్కల ఉన్న ఇండ్లలో కూలర్లు, ఫ్రిడ్జు, కంప్యూటర్లు కాలిపోవడంతో తీవ్రంగా నష్టపోయా రు. కాంపౌండ్ పక్కనే ఉన్న కారుపై గోడ పడడం తో కారు పూర్తిగా డామేజ్ అయిపోయింది. ఈ విషయా న్ని స్థానికులు, మున్సిపల్ సిబ్బంది సంబంధిత అధికారులకు తెలిపినా పట్టించుకోలే దని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. ఏదైనా ఇంకా పెద్ద ప్రమాదం జరిగి ఉంటే ఎట్లా అని వారు అంటున్నారు.

## వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలని బిజెపి ఆధ్వర్యంలో ర్యాలీ

### సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం పట్టణంలోని తర్లపాడు రోడ్డులో గల అమర జవాన్ల స్తూపం వద్ద బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యురాలు శాసనాల సరోజిని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ జిల్లా కార్యదర్శి చిన్నయ్య బిజెపి ఆధ్వర్యంలో వెలుగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ముందుగా అమరవీరుల స్థూపానికి పూలదండ వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం బిజెపి జిల్లా కార్యదర్శి చిన్నయ్య మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రాంతంలో నీరు లేక ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని. సరైన పంటలు పండక పనులు లేక వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతం.సస్యశ్యామలమవుతుందని ప్రజలు ఎంతో ఎదురు చూస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో వెలగొండ ప్రాజెక్టు పూర్తి అవుతుందని ఆశ పెట్టుకున్న ప్రజలకు ఇదిగో చేస్తున్నాం అదిగో చేస్తున్నామని మాటలు చెప్పి కాలయాపన చేసి జాతికి అంకితం చేస్తున్నామన్నారు తప్ప పూర్తిచేసిన పాపాన పోలేదన్నారు. ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వంలో వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అందులో భాగంగా స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ని కలిసి వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయ దానికి తగిన బడ్జెట్ కేటాయించేందుకు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని చెప్పడం జరిగిందన్నారు . సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నామని సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు తగు చర్యలు చేపట్టాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు ఐడి సెల్ కన్వీనర్ జీవీ రెడ్డి. గురుమూర్తి గురుమూర్తి తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు



## జాతీయ రహదారిపై వెలగని వీధి లైట్లు.పట్టించుకోని నేషనల్ హైవే అధికారులు

### ఇబ్బందులు పడుతున్న వాహనదారులు,ప్రజలు.

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురంమండలం.రాయవరం జాతీయ రహదారి–565 "నిర్మాణం దశాబ్ద.కాలంక్రితంజరిగింది.జాతీయ రహదారి ఆనుకుని ఉన్న నివాస ప్రాంతాల్లో జాతీయ రహదారిపై డివైడర్లతో పాటు విద్యుత్ దీపాలు (సెంట్రల్ లైటింగ్) ఏర్పాటు చేయాలి.మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలకల పారిశ్రామికవాడ,దాని సమీపంలోనే రాయవరం రైల్వే స్టేషన్ ప్రాంతం జాతీయ రహదారి పరిధిలో ఉన్నాయి. రహదారికి ఇరువైపులా నివాసాలు,జన సంచారం కూడా అధికంగా ఉంటోంది. రాకపోకలు నిత్యం రద్దీగా సాగుతుంటాయి నిబంధనల ప్రకారం విద్యుత్ దీపాలు. ఏర్పాటు చేశారు. రహదారికి మధ్యలో డివైడర్ కూడా నిర్మించారు.విద్యుత్ దీపాలు సోలార్ సిస్టమ్ ద్వారా వెలుగు అందించేలా ఏర్పాటు చేశారు. కానీ ఆటోమేటిగా రాత్రి మూ వెలిగేలా ఉంచాల్సిన అధికారులు పగలు వెలిగేలా రూపొందించాడు.రాత్రి మాత్రం చీకటి వాతావరం నెలకొంది. పలకల పారిశ్రామికవాడ, నిరుపయోగంగా ఉన్న వీధిలైట్లు రాయవరం రైల్వే స్టేషన్ ప్రాంతం అంతా రాత్రివేళ అంధకారం అలుముకుంటోంది. వాహనాల రాకపోకల సమయంలో రాత్రివేళ అటు ఇటుగా రహదారి దాటాల్సిన చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులకు గురవుతున్నారు. వాహనాల వెలుగులు కళ్లలో పడటంతో వాహనం మీదికి వస్తుందనే భయంతో వణికిపోతున్నారు. రహదారిపై విద్యుత్ వెలుగులు రాత్రివేళ.కనిపించినట్లయితే .వాహనాల వెలుగులతో ఇబ్బంది పెద్దగా ఉండదు.ఈ విషయాన్ని పదేపదే స్థానికంగా ఉన్న ఆర్అండ్బి అధికారులకు విన్నవించుకున్నా, ఆ రహదారి మా పరిధిలోనిది కాదని తప్పుకుంటున్నారు. జాతీయ రహదారి కార్యాలయం మార్కాపురంలో లేదని సమాధానం చెబుతున్నారు. కనీసం జాతీయ రహదారి పర్యవేక్షణాధికారుల ఫోన్ నెంబరు ఇచ్చినా ఫిర్యాదు. చేస్తామని చెప్పుకున్నా,ఆ నెంబరు కూడా తెలియదనే సమాధానం వస్తోంది.ఈ రహణారిపై ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు నిత్యం రాత్రి,పగలు ప్రయాణం సాగిస్తూనే ఉంటారు.విద్యుత్ దీపాలు వెలగని సమస్యను ఎందుకు గుర్తించడం లేదో అర్థం కావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి జాతీయ రహదారిపై రాత్రివేళ విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని, జరగబోవు ప్రమాదాలను నివారించాలనీ ప్రజలు, ప్రయాణీకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గంగమ్మ తిరుణాలలో అపశృతి సిరిబండి చక్రం కిందపడి ఒక వ్యక్తి మృతి

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మండలం తుమ్మలపల్లె గ్రామంలో గురువారం గంగమ్మ తిరుణాల సందర్భంగా సిరి బండి లాగుతున్న సమయంలో అపశృతి చోటు చేసుకుంది. తుమ్మల పల్లె గ్రామ ప్రజలు శివరాత్రి పండుగ తర్వాత తుమ్మల పల్లె గ్రామం నుంచి సిరి బండి తో బ్యాండు వాయిద్యాలతో గ్రామోత్సవం నిర్వహిస్తూ గంగమ్మ చింతల చేరుకొని అమ్మవార్ల కు మొక్కులు తీర్చుకునే సంప్రదాయం ఆనవాయి తీగా వస్తుంది అయితే సిరి బండి గ్రామం నుండి బయలుదేరిన సమయంలో తుమ్మలపల్లె గ్రామాని కి చెందిన సుదర్శనం అనే వ్యక్తి తోపులాటలో సిరిబండి చక్రం కింద పడిపోయాడు. సిరి బండి చక్రం సుదర్శనం నడుముల మీద పోవడంతో నడుములు విరిగి స్పృహ కోల్పోయాడు. వెంటనే గ్రామస్తులు అతని ఆసుపత్రికి తరలించే సమయం లో సుదర్శన్ మృతి చెందాడు. సుదర్శన్ ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగించేవాడు. గతంలో రెండు సంవత్సరాల కిందట కూడా సిరి బండి ఉత్సవంలో సిరిబండి చక్రం క్రిందపడి తుమ్మల పల్లె గ్రామానికి చెందిన జెడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి మృతి చెందిన విషయం విధితమే. సిరి బండి ఉత్సవం గ్రామస్తులకు విషాదంగా మారింది.ఈ తిరుణాలకు భారీగా భక్తులు, గ్రామ స్తులు రావడంతో ఈ సంఘటన చోటు చేసుకు న్నట్టు తెలుస్తుంది.



## అండర్-17 టెన్నిస్ బాల్ క్రికెట్ కెప్టెన్ గా ఇ ధనశేఖర్

ప్రజాభూమి,చంద్రగిరి:




చంద్రగిరిలోఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్షిప్ లో కృష్ణారెడ్డి శ్రీ చైతన్య విద్యార్థి ఇ . ధన శేఖర్ అత్యంత ప్రతిభ కనబరిచాడు. తన ప్రతిభను గుర్తించి అసోసియేషన్ వారు జాతీయ స్థాయిలో జరగబోవు అండర్ 17 టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ కి కెప్టెన్ గా నియమిస్తూ తమ సొంత ఖర్చులతో తరువాత జరగబోయే అన్ని మ్యాచ్ లకి దత్తత తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులని మన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి , ఎడిఫై స్కూల్ డైరెక్టర్ ప్రణీత్ మరియు పెద్దలు ఘనంగా సన్మానించి చంద్రగిరి విద్యార్థి జాతీయ స్థాయికి కెప్టెన్ గా ఎన్నికవ్వడం చాలా గర్వించదగ్గ విషయం అన్నారు.ఇంతటి గొప్ప స్థాయికి చేరినటువంటి విద్యార్థికి పాఠశాల చైర్మన్ కృష్ణా రెడ్డి మరియు ప్రిన్సిపల్ సురేష్ అభినందనలు తెలియజేస్తూ మావిద్యార్థులని చదువుతో పాటు అన్ని రంగాల్లో శిక్షణఇస్తున్నామని మును ముందు ఇలాంటి ఎంతోమంది విద్యార్థులని తయారు చేయగలమని ధీమా వ్యక్తం చేశారు.

## చుక్క నీరు కూడా వృథా కాకుండా చూసుకోవాలి

### గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ఒక చుక్క నీరు కూడా వృథా కాకుండా ప్రజలు చూసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. పిలుపునిచ్చారు.స్థానిక నగరంలోని ఆల్ ఇండియా రేడియో స్టేషన్ లో గురువారం ఉదయం 7:45 గంటల నుంచి 8:15 గంటల వరకు "ఆకాశవాణి అనంత మిత్ర" ఫోన్ ఇన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యలపై నేరుగా ప్రజలకు పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజలు ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు పలు సమస్యలను తెలియజేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారం నిమిత్తమే ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సాగులో ఎంత నీరు అవసరమైతే అంత నీరు మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించారు. డ్రిప్ ఇరిగేషన్ సిస్టంను కూడా పాటించి నీటి వృధాని అరికట్టాలన్నారు. ఈ సందర్భంగా ఫోన్ ద్వారా పామిడి మండలం పి.కొండాపురం గ్రామం ఎస్సి కాలనీకి చెందిన నరేష్ మాట్లాడుతూ ఎస్సి కాలనీలో 350 కుటుంబాలు ఉన్నాయని, చిన్న వయసులోనే ఫ్లోరైడ్ వల్ల కాళ్లు వంకర్లు పోతున్నాయని, మినరల్ వాటర్ ప్లాంట్ లేక చాలా ఇబ్బంది పడుతున్నామని, పామిడి నుంచి ట్యాంకర్ల ద్వారా నీరు తీసుకొచ్చి ఒక బిందె పది రూపాయలకు అమ్ముతున్నారని, పంచాయతీ వాటర్ మూడు రోజులకు ఒకసారి వస్తోందని, ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయికి వచ్చి పర్యటన చేసి సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు.అలాగే, పెద్దవడుగూరు గ్రామానికి చెందిన రాఘవేంద్ర మాట్లాడుతూ తమ గ్రామంలో తాగునీటి సరఫరా పైప్లైన్ లు అక్కడక్కడ లీక్ అవుతున్నాయని, దీంతో రోడ్లపై నీరు పారతోందని, బురద చేరి నీరు కలుషితం అవుతోందని, లీకేజీని అరికట్టాలని, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాలని కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెంటనే లీకేజీ సమస్యను అరికడతామన్నారు. ఆర్డబ్ల్యుఎస్ ఏఈ, ఎంపీడీవోలు బాధ్యతగా షెడ్యూల్ ఏర్పాటు చేసి ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతపురం రూరల్ మండలం ఏ.నారాయణపురం పంచాయతీకి చెందిన సుధాకర్ రావు మాట్లాడుతూ, ఏ.నారాయణపురం, పాపంపేట, గణేష్ నగర్ కు ఒకటిన్నర నెలకు ఒకసారి మంచినీళ్లు వస్తాయని, నీరు వచ్చినా మంచి, ఉప్పునీరు కలిపి వదులుతున్నారని, పంచాయతీ నుంచి మూడు మోటార్లు ఉన్నాయని ఉప్పునీరు మాత్రమే వదులుతున్నారని, ఉప్పునీరు కాకుండా మంచినీరు నిత్యం అందించాలని కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు.గార్లదిన్నె మండలం పాపినేపాలెంకు చెందిన మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత 15 ఏళ్ల నుంచి చెక్ డ్యామ్ ల వల్ల మాకు చాలా ఉపయోగముందని, చెక్ డ్యామ్ లను పూడ్చివేయడం వల్ల పశువులకు నీరు లేకుండా పోయిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ.. రెవెన్యూ అధికారులు వచ్చి పరిశీలించి సమస్య పరిష్కరిస్తారని తెలిపారు. మొత్తం 15 మంది ఫోన్ ద్వారా పలు రకాల సమస్యలను జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ ఆర్.సురేష్, జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ బాలరాజు, ఆల్ ఇండియా రేడియో డైరెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677